REG No M 2185 REG No N45

The First Telugu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for H E H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు–దక్కను

1-3-28

GOLAKONDA PATRIKA. HYDERABAD Dn.

సంపుటము ౫ | ప్రమోదూతనామ సంవత్సర శ్రావణ శు॥ ౫ బుధవారము **30–7–30** | సంచిక ౨౪

మన గ్రామముల స్థితిగతులు

గ్రామములలో అవిద్యాంధకారము క్రమ్ముకొని యున్నది

గ్రామ్యప్రజలు అమాయకులు. వారికి సేద్యమే యాధారము. కాల మనుకూలముగ లేకుండిన క్షామదేవతకు బలియగుదురు

రైతులు ఋణములపాలై యున్నారు. గ్రామాధికారులు వీరిని రక్షించుటకు బదులు శిక్షింతురు

(ప్రజాహితైషి)

నిజాం రాష్ట్రమున దాదాపు ౧౦ వేల గ్రామములైనను గలవు. ప్రతిశతి జనసంఖ్యలో ౯౦ మంది గ్రామములందు నివసించుచున్నారు. వీరి ముఖ్యవృత్తి వ్యవసాయము, దీని పైననే వారి ఆర్థికస్థితి ఆధారపడి యున్నది. వర్షములు బాగుగా కురియని వత్సరము గ్రామములో క్షామదేవత తాండవ మాడుచుండును. గ్రామము యొక్క మొత్తము జనాభాలో ప్రతిశతి ౭౨.౫ గురికి వ్యవసాయమే ముఖ్య ఆధారము. ప్రతిశతి ౫౨ గురు వ్యవసాయమునకు సంబంధించిన కూలిపనులు చేసి బ్రతుకుదురు. వీరిలో సగము మాత్రమే సొంతముగ సేద్యము చేయుదురు. మిగతవారు ఇతరుల భూముల నితరులకు సేద్యము చేయుటకై [illegible] జీవనము గడిపెదరు. కాని యీ పేదలగు కృషీకులే, ఒక పూటగంజి త్రాగి చినిగిన పేలికలు కట్టుకొనువారే, హేయమగు పాడు ఇండ్లయందు నివసించువారే, దేశమునకు ముఖ్యాధారులై యున్నారు. కృషికి పైరే ముఖ్యాధారమని మనకు తెలిసిన విషయమే. నీటి వసతులు బాగుగ నున్నచోట రెండు మూడు పైరులు ఫలించును. ప్రతి సంవత్సరము వర్షము సమానముగ కురియదు. ఒక వర్షాకాలము బాగుగా నుండిన మరల రెండు వత్సరములు అనుకూలముగ నుండదు. ఈ సమయమున హెచ్చు ధరల వలన ధాన్యము కొనజాలకుండుట చేతను, నిరుద్యోగము వలనను, కలరా మున్నగు అంటు వ్యాధుల వలనను, గ్రామములయందు మరణ సంఖ్య హెచ్చును. కాలము సంపీగనుండి పైరులు బాగుగ ఫలించు నపుడు పెద్ద ధాన్యము నిలువ యుంచుకొనుటకు తగు గృహములు లేకుండుటచేతను, అధిక సంఖ్యాకులు ఋణగ్రస్తులై యుండుట చేతను, వానిని కోతల సమయముననే తక్కువ ధరలకు గ్రామ సాహుకారులకు విచ్చివేయుదురు. రైతులకు సహాయము చేయుటకు సహకార సంఘములు ప్రతి గ్రామములో లేవు. వీని పై వేసవి కాలమున దుమారము లేచుచుండును. వర్షాకాలమున బురదవలన బండ్లు నడచుటకు కష్టముగ నుండును. గ్రామ వాసులలో సగము సంఖ్య అప్పూటకు గతిలేనివారే యున్నారు. ఇట్టివారు సంపాదించునది వారి పొట్టకూటికే సరిపోవు చుండును. పైరులు విత్తిన నాటినుండి, పైరులు కోయునవరకు అవగా మధ్య కాలమున దారిద్ర్య దేవత వీరి గుడిసెలలో నివాస మేర్పరచుకొనును. అందు వలన వీరు తమ అవసరములకై అప్పుచేయుదురు. దీనిని తీర్చ జాలక పలుకష్టముల పాలగుదురు. వడ్డీ రేటుకూడ అధికముగ నుండును. సాహుకారీ వీరిని ప్రాణములతో నుండనిచ్చును కాని అతడు సంవత్సర మంతయు యెండ వానలకు శ్రమించిన ధాన్యము కొల్లగొట్టుకొని పోవును. దీని వలన గ్రామ సాహుకారులు సంపన్నులగు చున్నారు. తమకట్టి యాపదలు సంభవించినను గ్రామ వాసులు తమ స్వగ్రామమును వీడరు.

ఆరోగ్యము

మొత్తముపై భారత దేశమున జనన సంఖ్య కన్న మరణ సంఖ్యయే హెచ్చుగ నున్నది. భారతీయుల గరిష్ట జీవిత పరిమాణము ౨౫ సంవత్సరములని నిర్ధారణ యైనది. ముఖ్యముగ శిశువులే అధికముగ మరణించు చున్నారు. గ్రామములయందు సంభవించెడి వ్యాధులు ప్రవహించినచో తగ్గును, మరణములుగూడ తగ్గును. ఈ వ్యాధులు హెచ్చుగా వ్యాపించుటకు ప్రజల దుర్భర ఆర్థికస్థితియే కారణముగ నున్నది. దీనికి విద్యా విహీనతయు తోడగుచున్నది. గ్రామ వాసులకు తగిన రాబడియు లేనందువలనే వారికి మంచి గృహములు లేకున్నవి. బలకరమగు నాహారము తినజాలకున్నారు. శాలువుకూడ క్రమ పద్ధతిని [illegible] వీరికి [illegible] రానందువలన వ్యాధుల నివారణగూర్చి తెలిసికొనజాలకున్నారు. వీరి యిండ్లు ఆరోగ్యకరముగ నుండవు. చిన్న గదియందే పలువురు నివసించెదరు. మంచి ఆహార పదార్థములును లభించవు. వీరు కోతల సమయమునను, పండుగలు మొదలగు శుభకార్యముల యందును కొన్ని కాయలతో భుజించెదరు. ఇంతియేకాక వీరు త్రాగు జలము పరిశుద్ధముగ నుండదు. మురికి నీటినే ఉపయోగించెదరు. చాకలివాండ్రు బట్టలుతికినట్టియు గేదెలను కడిగినట్టియు తటాకముల యొక్క కాలువలయొక్కయు నీటిని వాడెదరు. ఇందువలన కలరా మున్నగు నంటువ్యాధులు వీరికి తగిలి ఒక గ్రామమునుండి మరియొక గ్రామమునకు వ్యాపించుచుండును.

గ్రామవాసులలో మత్తు పదార్థముల నుపయోగించు నాచారముకూడ కలదు. భుజించుటకొరకు కబళము రాత్రికి లేక పోయినను సరియేకాని బింకము కల్లుమాత్రము తప్పక కావలయును. స్త్రీలకన్న పురుషులే హెచ్చుగా త్రాగెదరు. గ్రామములయందంతటను బాల్యవివాహములే జరుగుచుండును. బాలవాపత్యము తొలగని బాలికలు బాలింతలగుచుందురు. ఈ సందర్భమున అవసరమగు వైద్య సహాయముచేయువారసలే యుండరు,

(మూడవ పుట చూడుడు)

మకాలికాభిప్రాయములు

ఆర్థికశాఖ సహాయ కార్యదర్శి పదవి

ఈ విషయమున రహబరెదక్కన్ పత్రిక నిట్లు వ్రాయుచున్నది:—

ఆర్థికశాఖ యొక్క సహాయ కార్యదర్శి పదవిపై యెహో తాళాపూర్ వాలాగారు బొంబాయి నుండి రప్పింపబడుచున్నారని వినుచున్నాము. వీరచట సెంట్రల్ బ్యాంకు మొహతెమిమాలుగ నుండిరి. అతిసమర్థులై యుండవచ్చును. అందుకనే ఇచటికి పిలిపించుచున్నారు. కాని ఇది సరియైన పద్ధతియా? ఇన్ని సంవత్సరముల విద్యాకృషి తమపరియును, యూరోప్ ఖండ విద్యార్థి వేతనములును, సివిలు సర్వీసు అధిక వ్యయమును భరించినను కూడ మన దేశములో నేటి వరకుకూడ ఈ ఆర్థికశాఖా సహాయ కార్యదర్శి పదవిపై నుండుటకు అర్హులు బయలుదేరలేదా? ప్రభుత్వమువారు లక్షలకొలది ధనము వెచ్చించి దేశములో సమర్థులను చాలమందిని సృష్టించినారు. ఉస్మానియా విశ్వవిద్యాలయము విలువ కలిగిన సమర్థులకు ప్రభుత్వోద్యోగములు చాలనుండ నున్నవి. మనదేశమందలి సమర్థులనే ప్రభుత్వమువారు చేర్చుకొనుట చాల అవసరమై యున్నది. ప్రభుత్వమువారిదే పద్ధతి ఆచరణీయం మంచిన విద్యాధికులలో అసమ్మతి ప్రబలును. చివరకిది దేశమునకు లాభదాయకముగ నుండదు. మేమీ విషయమున నెన్నియో సారులు విన్నవించుకొని యున్నాము. అయినను వారు సానుభూతితో ఆలోచించెదరని మరల నేడు వ్రాయుచున్నాము.

[మొదటి పుట తరువాయి]

ఆచారములు

గ్రామవాసులు తమ పూర్వీకుల నాచారములనే పట్టుకొని ప్రాకులాడుదురు, మతవిషయములలో సంఘము కట్టుబాట్లకు వ్యతిరేకముగ మెలంగరు. వివాహములయందును, చావులయందును అనవసర వ్యయములు చేయుచుందురు. ఆయా సంఘములయందు పూర్వమునుండి వచ్చుచున్న పండుగలు దేవతా పూజలు సంస్కారములు తప్పక జరుగుచుండును.

విద్య

కుగ్రామములోతప్ప ప్రతి పల్లెటూరి యందును వీధి బడియుండును. దీనిని గ్రామముయొక్క అగ్రజాతులు తమ బాలురకు గ్రామావసరము తీర్చునట్టి విద్య నేర్పించుటకై నేర్పాటు చేయుదురు. గ్రామము వారందరును కలసి వీధి బడిపంతులు కుటుంబమును పోషించుదురు. ఇతడుకొద్దిగ వ్రాయను చదువను నేర్పును. భాగవతమునందలి కొన్ని పద్యములను కంఠపాఠము చేయించును అంతటితోనే వర్తకుల బాలురు లెక్కలు వ్రాసి కొందరు గ్రామాధికారుల కుమారులు రోజునామచాలు వ్రాయుటకు మొదలిడుదురు.

పరిపాలనము

ప్రతిగ్రామమునకు ప్రభుత్వమువారిచే నియోజితులైన ఇద్దరు లేక ముగ్గురు అధికారులుందురు. ఇదువుర పటేండ్లు ఒక పటువారి. గ్రామముయొక్క భోగములన్నియు వీరిపైననే యాధారపడియున్నవి. అయినను వీరిలో అధికసంఖ్యాకులు గ్రామవాసులను రక్షించుటకు బదులు భక్షించుచున్నారు, చాకలి మంగలి, మాదిగ, మున్నగు పనివారలనుండి వెట్టి చేయించుకొందురు. స్వగ్రామమందేకాక బహుదూర గ్రామములకుకూడ తోలుకుందురు. కొందరు వారికి తినుటకైనను నొసగరు. సర్కారునుండి యేదో రెండు మూడు ఎకరముల యినాంభూమిచ్చి వీరి సంవత్సరమంతయు వెట్టి చేసినదానికి ప్రతిఫలము. కొందరు గ్రామాధికారులు బహుస్పష్టముగ వీరినిజూతురు. రైతులనుండి అధికపన్నులు వసూలుజేయుదురు. వీరికితోడు వీరిపై అధికారులగు పోలీసువారు, తహసీలువారు, తమ కఠిన స్వభావములను వెల్లడించుచుందురు. గ్రామములందు అధికారులుచేయు అన్యాయముల గూర్చి వ్రాయవలయునన్న నొక భారతమే యగును.

ఇంతవరకు గ్రామములందు ప్రస్తుతమున్న దుర్భరస్థితి వెల్లడించితిని. మహా పట్టణములలో నుండు విద్యాధికులకును, ఉన్నతాధికారులకును, వారి స్థితిగతులు తెలియవలయునని యే కాక వేరొక అభిప్రాయముకాదు. ముందు వ్యాసములో గ్రామములస్థితి బాగుపరచుట కేమి చేయవలయునో, విద్యాధికుల కర్తవ్య మెయ్యదియో. ప్రభుత్వమువారి ధర్మమేమొ, ధనవంతుల దాతృత్వ మెంతవరకవసరమో వ్రాయుటకు ప్రయత్నించెదను,

హాస్యలత

శ్రమ

భార్య:—ప్రియా! మీరింకను నాకెన్న ఇవవలెను.

భర్త:—ఎందులకు?

భార్య:—మీరాహారమైన కార్యము చేయవలెను.

పని

ఒకడు:—(హరతాళము వేసిన వానితో) నీవు పనిలో చేర వలయును. ఏలయన పనిచేయుటయే మన జీవితమునకు అవసరము!

హరతాళము చేసినవాడు:—ఔను! కాని నేను నాస్వంత సౌఖ్యమునకే జీవించి యుండలేను.

గుర్తుపట్టడము

ఒకడు:—మీరు నన్ను గుర్తుపట్టనిగాని మీరునాకె బాకీవున్న అప్పుగూర్చి యేమి ఆలోచించిరి?

రెండవవాడు:—ఆ అప్పు గూడ నాకు గుర్తులేదు సుమా!

గొంతు

ఒకతె:—నా కుమార్తె గొంతు ఏలావుందని అదినానుండే వచ్చినది.

రెండవ స్త్రీ:—ఎంత అదృష్టవంతురాలవు? నీగొంతు దానికి పోనాడితివి.

గడియారము

ఒకరోగి డాక్టరు గడియారము దొంగలించి నందున అరెస్టు చేయబడెను.

న్యాయాధికారి:—నీవు డా॥ గడియారమేల దొంగలించితివి.

రోగి:—అయ్యా! డాక్టరు ప్రతిరెండు గంటల కౌషధము సేవించుమని చెప్పెను. నావద్ద గడియారము లేకుండెను. అందుచే విధిలేక డాక్టరు గడియారము తీసుకపోయితిని.

మేల్కొని యున్నాము

ఒకయింటికి దొంగలు వచ్చిరి. ఇంటివారు మేల్కొని యుండిరి. వారు దొంగలజూచి, "దయచేసి మీరుకొంత సేపైన తరువాత రండి. మేమందరము ఇపుడు మేల్కొని యున్నాము" అనిరి.

వివాహము

తండ్రి:—కాని నీవాలుస్సు చాలా తక్కువగా యున్నది. నీవు అంగన్వాడిగవివాహమవు వాపిల్లతో నీకెట్లువివాహము జరుపగలను. అప్పుడు నీవెరుగుదువు గదా, దాని వయస్సు ౨౦ సం॥ అది. ఓహో నీవు ఇంక ౩, ౭ ఏండ్లు నిలువుము అప్పుడు పెండ్లి చేయుదును.

బన్ట్రోతు

పోలీసు:—ఏం నీవెక్కడికి పోవుచున్నావ్.

మోటారు డ్రైవరు:—నే బందరెళ్లుచున్నా

పోలీసు:—ఏదీ నీలైసెన్సు చూపుము.

మోటరు డ్రైవరు:—నా పాకెట్టులో వుంది.

పోలీసు:—నీపాకెట్టులో వుండిగనుక నే నేచూడలేను. లేకున్నచో నిన్నే పోలీసు స్టేషనుకు తీసుకెళ్లెవాణ్ని.

బాటసారి

ఒక బాటసారి ఎవరులేనివాడు ప్రయాణమయ్యెను. త్రోవలో అక్కడక్కడ నిలుచుచు నడచుచుండెను. ఒక దినము బావిలోపడి మునుగుచు తేలుచున్న సమయమందిట్లనియెను.

"కాని యిచ్చట గూడ ఒక దినము నివసించెదను.

దొంగ చెవుడు

కోమటివాడు:—మీబాకీ యేబది రూపాయిలు యిస్తారా?

చెవిటివాడు:—చెప్పకుచేర నాకు కుడిచెవి వినరావటంలేదు. యెడమ చెవిలో చెప్పు.

కోమటివాటివాడు యెడమ చెవిలో వినుండవలని అన్నాడు.

చెవిటివాడు:—సరెగాని కుడిచెవిలోనే చెప్పవోయ్ ఆకీ నాకు నమ్మకం.

వింతలు; విశేషములు

సంచారవార్తాపత్రిక

రష్యాదేశమున నొక సంచారవార్తాపత్రిక ప్రకటింపబడుచున్నదని ప్రాచ్యదేశమునందలి నొక పత్రిక వ్రాయుచున్నది. ఒక పెద్ద మోటారుబండిలో చిన్న ముద్రణాయంత్రము నుండును. ఒక సంపాదకుడును, కార్యదర్శియును, ఇతర పనివాండ్రును, ఉందురు. ఈ సంచార ముద్రాక్షరశాల నొకపురమునకుబోయి అచట రెండుమూడు రోజులుండి ఆ పురవార్తల తెలిసికొని ప్రకటించును. పత్రికలు అప్పురమువారికి ఉచితముగ నొసగబడును. ఈపత్రికాయుద్దేశము విద్యావ్యాపకమన్నది. ఈపత్రిక ప్రజాదరణ బడసినట్లు తెలియుచున్నది.

విచిత్రమైన పక్షి

న్యూజీలాండు దేశమున నొకవిచిత్రమైనపక్షి కలదు దానిని అదేశమున కివి అని యందురు. ఏలయన ఇది అట్టి ధ్వనినే చేయును. ఇది గోడి పెట్టమంత యుండును. దీనికి పొడవైన ముంచు యుండును. కాని రెక్కలుండవు. ఇది కీటకములను దినును ఆడిది గ్రుడ్లు పెట్టును. మొగది పిల్లల చేయును. దీనికాళ్లు చాలపొడవుగ నుండును. దీనిగ్రుడ్లు ౫ ఇంచుల పొడవును, ౩ ఇంచుల మందమును నుండును.

క్రికెటుఖేలనము

క్రికెటుఖేలనము ౧౩౭౦ సంవత్సరమునుండి ప్రారంభమయ్యెనని తెలియుచున్నది. ఇది ౧౬వ శతాబ్దానంతరము ఇంగ్లండునందు ప్రజల నాకర్షించెను. గెలుపిచ్చుట ఒక ౧౦౦ సంవత్సరములకు కొన్ని మార్పులు జరిగినవి. ౧౯వ శతాబ్ద ప్రారంభమున ఆల్ఫ్రెడ్ (Alfred) మున్నగు నాటకాండ్రు బయలుదేరి వీరినిగూర్చి ప్రత్యేకికిలు జాడువానికి చెలియును. ఇపుడీఖేలనము ప్రపంచమంతయును వ్యాపించినది

ప్యారిసులో గడియారము

ప్యారిసునగరమున తంతీకార్యాలయమునందు పెద్ద గడియారము కలదు తంతీతీగెలు ఇండ్లవద్దనున్నవారు ఆ కార్యాలయమునుండి కాలమెంతయైనదో తెలిసికొనుటకు ఇదిగాక అప్పుడప్పుడు కొన్ని గుర్తులచేగూడ కాలము అందరికి తెలుపబడునట.

బడిపిల్లల పరీక్ష

ఇన్స్పెక్టరు: అబ్బాయి! భూమి తిరుగుచున్నట్లు ఉండేటందుకు మూడు కారణాలు చెప్పు చూతాం.

పిల్లవాడు: మొదటిది భూగోళములో ఉండడం, రెండవది మాటీచరు చెప్పడం, మూడవది నేనునుకోవడం. "యివియే మూడు కారణాలు"

తుమ్మినందుకు శిక్షలు

చెరసాలను చూడవచ్చిన ఒక పెద్దమనిషి దొంగలనందరిని చూచి అక్కడకు వచ్చాడు తరువాత కఠిన శిక్షలో నుండిన వానిని చూచి "నాయనా నీవు చేసిన తప్పేమిటి" అని విచారించగా ఆ పెద్దమనిషికి నేను తుమ్మినానండి అందుచే యీ కఠినశిక్ష విధించారండి అని అన్నాడు, సరే నయ్యా తుమ్మినందుకా యింత కఠిన శిక్ష అన్నాడు.

ముద్దాయి—అవునండి మహారాజా నేను ఒకనాడు ధనికునింట శుభకార్యానికి పోతువుండే తుమ్మానండి దాని ఫలమే యీశిక్ష అన్నాడు.

తండ్రికొడుకు

తండ్రి: ఒరే నీవు ఉర్దు నేర్చుకుంటావా లేక తెలుగు నేర్చుకుంటావా?

కొడుకు: ఉర్దు నేర్చుకుంటాను.

తండ్రి: ఎందుచేత.

కొడుకు: తెలుగు అయితే నీవు కొడ్తావుగా!

తండ్రి: ఉర్దు అయితే నీవు సునుగుట్టా అది పరాయిభాషయేను, రాకపోతే నానికి మాత్రము కొట్టను.

కొడుకు: నీవు ఉర్దు రాదుకదా! నన్నెవరు కొట్టడం లేదుగా? నన్నుమట్టుకు నువ్వెందుకు కొట్టాలి?

గ్రామ సమాచారములు

ఆసటు

(ఒక విలేఖరి)

వెట్టిబాధకు ఊరువిడచుట

ఆసట్ల, ఆత్రాప్రగ్ల జిల్లాలోనిది. ముంగి శేషగిరిరావుగారి జాగీరు ఇచ్చట [illegible] మాదిగెఇండ్లు గలవు. ౫౦ పటేండ్లఇండ్లు గలవు. [illegible] జాగీరుదారునకు వెట్టి చేయజాలకను గ్రామమునందు చేయుటకు పనులకు తగిన ప్రతిఫలము దొరకకపోవుటచేతను బ్రతికియుండిన శునకములు బడయవచ్చు నని, గ్రామమువిడిచిపోయి మరియొక గ్రామమున నున్నారు మాలీపటేలుగు రామిరెడ్డిగారికిని మాదిగెవారిస్తెకును గాయగారములు జరుగుచున్నవి,

పాలువాయి

(ఒక విలేఖరి)

మళ్లా జప్తు

పాలువాయి దేవరకొండ తాలూకాలోని గ్రామము నల్లగొండనుండి దేవరకొండ పోవు రోడ్డుపైనిగలదు రాజేశ్వరరావుగారి మళ్లా ఇచ్చట రైతుసంఘము ఏర్పడి సంఘము యేర్పడిన నాటినుండియు వారెవరికి తగాదాలు బయలుదేరినవి. లోగా గోలకొండ పత్రికలో వివరము ప్రకటింపబడినది. రైతులందరకును [illegible] ఆధికారులవద్ద మొరపెట్టుకొనుటచే మళ్లా [illegible] అయినది పటేలు పట్వారీలును [illegible] దేశపాండ్యా జాగీరు మళ్లా దారులును ప్రజలను [illegible]తో మాదిరయిపోవ ఇటువంటి తంటాలు లావుగనా!

మిర్యాలగూడెము

(ఒక విలేఖరి)

వర్తక సంఘము

గత ఆమావాస్య [illegible] వర్తక సంఘము వారు వర్తకసంఘము [illegible] యెన్నుకొనిరి

ఉద్యోగస్థులు

మ రా [illegible] గారు అధ్యక్షులు
,, [illegible] గారు ఉపాధ్యక్షులు
,, [illegible] గారు కార్యదర్శి
,, [illegible] సహాయ కార్యదర్శి
[illegible] కారకులు
,, [illegible] కోటయ్యగారు
తెల్ల [illegible] గారు
,, [illegible] వేంకటయ్యగారు
,, [illegible] వేంకటయ్యగారు
,, [illegible] రామయ్యగారు

[illegible] వేంకటరామయ్యగారు [illegible]

గ్రంథాలయము

[illegible] గ్రంథాలయమునకు [illegible] కార్యనిర్వాహకులుగా ఎన్నుకొనబడిరి —

ఉద్యోగస్థులు

మ రా, డాక్టరు [illegible] (డాక్టరుగారు) అధ్యక్షులు
,, [illegible] గారు ఉపాధ్యక్షులు
,, రామచంద్రయ్యగారు (వ ఉ) కార్యదర్శి
,, నాగబండి వేంకయ్యగారు, సహాయ కార్యదర్శి
కార్యనిర్వాహక సభాసదులు
,, దేవులపల్లి రంగరావు (వకీలు) గారు
,, [illegible] నరసింహముగారు
,, నాగుబండి నారాయణగారు
,, [illegible] కోటయ్యగారు
,, [illegible] కన్నయ్యగారు

స్థానికులు వర్తక సాహాయ్యార్థము పై సంస్థల [illegible] వీనిని వృద్ధికి తెత్తురని నమ్ముచున్నాము [illegible] ప్రచారకులగు శ్రీయుత [illegible] వేంకటరామయ్యగారిచ్చటికి వచ్చియుండిరి, స్థానిక సంస్థలను చూచుకొని [illegible] క్షేమము [illegible]

పెద్దగుండవెల్లి

(ఒకవిలేఖరి)

కాలస్థితి

పుష్యకార్తె ప్రవేశించిన నాటినుండి ౪_౫ వర్షములు కురిసినవి. కాని యవియెవను చిన్నవియే చెరువులకు నీరు వచ్చినను రాదిసమానమే గోదలకు త్రాగుటానికి మాత్రము సరిపోవును. పశువులకు పచ్చిక దొరకుచున్నది పశువ్యాధి తగ్గుచున్నది

పత్రికలు

ఇచటయే ౩_౪ గురు తప్ప పత్రికాభిమానులు లేకుండుట కడు శోచనీయము. స్థానికులలో మ॥రా॥ గోపాల్ రావు పెద రాఘవరెడ్డిగార్లుయుత్సాహముతో పత్రికలు జదువుచున్నారు శ్రీరెడ్డిగారు ప్రయత్నముచేసిన గ్రంథాలయ స్థాపన గూడ కాగలదని నా యభిప్రాయము.

పురపారిశుద్ధ్యము

యేమి బాగులేదు. కొద్దివర్షము కురసినను కొత్వాలు గారి ఇంటిప్రక్కన నడుమ [illegible] లేకుండ బురద, ఘరికి, నీరు తోగూడిన మడుగులు గలవు కొత్వాలు పటేలుగారు నను శ్రద్ధవహించి కొలనుగుండ వెలుపలికి పోవునటుల జేయగలరని సవినయముగ ప్రార్థించుచున్నారు.

మాదులపల్లి

[ఒక విలేఖరి]

గ్రామాధికారుల జులుం

ఈ గ్రామము నల్లగొండ జిల్లా మిర్యాలగూడెం తాలూకాలో గలదు. ఈగ్రామము పట్వారీ కొప్పోలు శంకరరావుగారు, మాలీ పటేలు కంచుకూరు వేంకటనర్సయ్యాగారు పోలీసుపటేలు కంచుకూరు పాపిరెడ్డిగారు గ్రామాధికారులు మువ్వురు కలిసి పేదరైతుల పడించుచున్నారు. వీరినుండి స్వప్రయోజనమునకై అక్రమద్రవ్యము వసూలుచేయుదురు. రైతుల భూములను [illegible] వారి ఎన్నను వెట్టికి తీసుకపోవుటయు [illegible] గజగజలాడుచుండుట ఇందువలన బీదరైతు పలుకష్టములు పొందుచున్నారు తాలూకా జిల్లా [illegible] న్యాయస్వభావులను వీదలపాలిట దేవతలగు [illegible] చే ఈ గ్రామాధికారులను రైతులపై [illegible] ఆరోపించుట [illegible] తగుటలేదు [illegible] శేఖరరెడ్డిగారు [illegible] దగ్గిరవారు [illegible] పోలీసుపటేలు పెట్టు బాధలు [illegible] తొలగినవి. ఇది [illegible] ఉండుటచే గ్రామాధికారులు వీరి [illegible] ప్రయత్నించుచున్నట్లు తెలియుచున్నది ఈ అధికారుల [illegible] మీ [illegible] తెలియునని [illegible] గ్రామములో ప్రకటించుటలు [illegible] కనుక ప్రభుత్వమువారు [illegible] కాకుండ [illegible] పోలీసు అమీనా గారిని [illegible] చేయుదురని కోరుచున్నాము

మహాత్ముని లేఖ

గాంధీజీ భజనావళిని ఇంగ్లీషునకను వదించుచున్నారు

ఈవారమున మహాత్మాజీ మీరాబాయిగారికి దిగువ లేఖను వ్రాసిరి:—

కొన్ని గంటలు నేను రాట్న మొడుకుటచే నేను అలసట జెందుచున్నాను. లోగ జబ్బుపడినవరనుండి నాబలము తగ్గినది. అందుచే నాలుగుగంటలు చక్కగ కూర్చుండ జాలకున్నాను. ఈ అలవాటు ఇచట చేసి కొనుట కష్టముగ నున్నది. ఇది నాకు వ్రతము కాన దీని నిచట ప్రయత్నించెదను నాకు బాగుగ నిదుర వట్టుచున్నది నేను నావన్నిన ఒకటే విషయమునకు లగ్న పరచితి. అగ హెచ్చునాలు వడుకుటయే. కాకాసాహెబు తేమమగ నున్నారు. అయన తూకము రెండు పౌనులు హెచ్చినది. నేనిపుడు బాగుగ కట్టెకలుగు చున్నాను కాని ఇంకను యంత్రము బాగుపరచు శక్తి కలుగలేదు. దీనిని నేర్పువారిచట నెవ్వరును లేరు నా తూకము తగ్గలేదు. గతివారము ౧౦౩ నుండి ౧౦౪ పౌనుల వరకుండెను. ఇదిగొప్ప తూకమని చెప్పజాలను. అయినను మీరు నావిషయమున విచారము పెట్టుకొన వలదు

గీతానువాదము

నాకు గీతను ఇంగ్లీషులోనికను వదించుటకు కుతూహలము గలదు. కాని ఇపుడు నాకు దొరకుచున్న స్వల్ప కాలమున భజనావళిని అనువదించుచున్నాను. ఈ పని [illegible] జగమంతము వలె జరుగుచున్నది. కాని ఇదియెపుడు పూర్తియగునో చెప్పజాలను గీతాను వాదమొక గొప్పకార్యము, దానికై నేను వనకుట చూచుకొన జాలను. నాలుగేయుటయే గీతమను ఆచరణ [illegible] ముండుచుటనై యున్నది. నాకీవిధముగ హెచ్చు కాలము జైలులో నుండుట తటస్థించిన నేను తప్పక గీతను వాదమునకై పూనుకొనెదను.

మీరాబాయిగారు ఎరవాడ చెరసాలకు క్రొత్తరాట్నము గాంధీగారికై గొంపోయిరట. అచటి జైలు అధికారులు గాంధీజి ఆరోగ్యముగ నున్నారని చెప్పిరట

విద్యార్థుల కర్తవ్యము

ఆచార్య ప్రఫుల్లచంద్రరాయిగారి యుపన్యాసము
నిరాడంబర జీవనమే మనకువిధాయకము

ఆచార్య ప్రఫుల్ల చంద్రరాయిగారు బెంగుళూరు పట్టణమున "విద్యార్థులకర్తవ్యము" గూర్చి ఉపన్యసించిరి దాని నుండి దిగువభాగములు ముద్రితములు.

విద్యార్థులు సాధారణ ప్రజలతో తమసంబంధము వదలుకొని యున్నారు, వీరు సౌఖ్యముగ కాలము గడుపు చున్నారు. ఒక ఫోర్డు మోటారుబండియు నిగనిగలాడు కాలరును నుండుట ప్రస్తుత నాగరికలక్షణమని ఒక అమెరికా వాస్తవ్యుడు వ్రాసియున్నాడు. ఈదృష్టితో పరిశీలించిన మహాత్మగాంధి నాగరికుడని తెలుపవలెను. ఆర్యావర్తమునందలి ఋషులు ఉన్నతాభిప్రాయములు నిరాడంబర జీవనము ను నమ్మియుండిరి ప్రాచీన భారత కోశాగారములగు గీతా మున్నగుసద్గ్రంధములు పట్టణజీవనమును ఏగించుచున్నవి. ఈ కాలమున విద్యార్థులు పాశ్చాత్య పద్ధతులను అలవరచుకొనుచున్నారు. ఈ పాశ్చాత్యవిద్యావలన మనము ఉపనిషత్తులను మరచి పోయితిమి.

అన్నిరాష్ట్రములలోను పరిపాలనావ్యయము హెచ్చుగానున్నది. ప్రజలు గౌరవము కలుగుటకుగాను అధికారులకు హెచ్చువేతనము లొసంగి వారు సౌఖ్యముగ కాలము గడుపునట్లు చేయవలయునని సర్ మోక్షగుండ విశ్వేశ్వరయ్యగారు సూచించిరి. కానినేను దీనితో నేకీభవించజాలను. ద్వంద్వప్రభుత్వవిధాన మాచరణ యందున్న బ్రిటిష్ రాష్ట్రములలో మంత్రులకు హెచ్చువేతనము లొసగబడుచున్నవి కోశాగారమునకు ధనము సమకూర్చువారు సేద్యగాండ్రును మధుసేవకులును నైయున్నారు. వీరినుండివచ్చు నాదాయము నంతయు పరిపాలనావ్యయములకే పోవుచున్నది కాని ఈ బీదలస్థితి మాత్రము బాగుపరచుటకై నాలోచింపబడదు ఈ మంత్రులకిచ్చు జీతములకై వ్యయపరచు ధనము వృధావ్యయ మగుచున్నదని యెచ్చట ఇంగ్లీషువారు స్వదేశమున కేగుటకు అలొవ్వు లొసగబడుచున్నవి అట్టియెడ భారతీయులేల కోరరాదో నాకు దెలియుటలేదు,

సర్ దేనర్జీగారు మంత్రిగా నియమింపబడి నప్పుడు వారికి హెచ్చువేతన మొసగబడుచుండెను చిత్రకారులగు టాగూరుగారు ఒకచిత్రము ఆకలితోనున్న స్త్రీలిచ్చు దుగుచున్నట్లు చిత్రించిరి. ఈచిత్రము ఆ రాజకీయనాయకుని రాజకీయ జీవితమును పాడుచేసినది. కీ. శే. గోఖ్లే దాదాభాయిగార్లు పరిపాలనావ్యయము స్వల్పముగ నుండవలయునని యు అధికారులు చాలవరకు భారతీయులే యుండవలయుననియు ఎల్లప్పుడు తెలుపుచుండెడివారు ప్రస్తుతము హిందూదేశములో విద్యార్థులు గ్రామములలోనుండు తమమిత్రులమరచి పోవుచున్నారు. చీనాదేశమునందు పెద్ద చిన్నయను వ్యత్యాసములేదు. ఇంగ్లండుప్రధాన మంత్రులగు రామ్సేమెక్డనాల్డుగారు మంత్రులైనన్ను కొనునప్పుడు వెంటనే తన స్వగ్రామమునకు చేరెను. ప్రస్తుతము భారతీయులకు పాశ్చాత్య పద్ధతిపై జీవితము గడపుటయే పరమావధియైనది కనుక విద్యార్థులగు యువకులు వ్యవసాయము నైపుణ్యతో గ్రామములలో నుండుటకై నేను కోరుచున్నాను

మహాత్మగాంధీగారు గత ౩౦ సంవత్సరములనుండి ప్రజలతో కలిసి మెలసియుండుటకు ప్రయత్నించుచున్నారు వారి సుఖదుఃఖములలో పాల్గొనుచున్నాడు వీరెల్లప్పుడు మూడవ తరగతి బండిలోనె ప్రయాణము చేయుదురు కావున విద్యార్థులు మహాత్ముని నిదర్శనముగ గైకొనవలయును ప్రజలకు మేలు చేయవలయును వారి సుఖదుఃఖములలో పాల్గొనవలయును.

విద్యార్థుల జీవితోద్దేశము

ఈవిషయమున బెంగుళూరు పట్టణమునందు ఆచార్య రాయిగారు విద్యార్థులకిట్లు సెలవిచ్చిరి,—

మనమిప్పుడు నూతనయుగమున నున్నాము. మహాత్మజీ మన కవతార పురుషుడుగ నున్నారు. ఒక చిత్రమువ్రాయుటకు మొదట తెల్ల బలకవవసరము అదే విధముగ మీ హృదయములుకూడ ఎట్టి ఉద్రేకము లేక నుండవలయును. లేనిచో మీరీ నూతన యుగమునకు పనికిరారు, చెడుతలంపుల విడనాడుడు హిందూ మహమ్మదీయులకును, బ్రాహ్మణ బ్రాహ్మణేతరులకును. ప్రభుత్వోద్యోగముల కూర్చి కలహము జరుగుచున్నది కాలికలహించినని ఉద్యోగములు అధికముగ నున్నవా? మీకు నిజముగ స్వరాజ్య వచ్ఛినకెడపకూడ ఈకలహములు చెలరేగు చుండునా? స్వరాజ్యము, లేక పరిపాలనా యంత్రము అంగోరా, జెపాను ప్రాన్సునుండి గ్రహించవలయును జపానులో ప్రాచ్యదేశపు నెల్సన్ (Nelson) అగు అడ్మిరల్ టోగో (Togo) వేతన మెంతయో మీకు దెలియునా? అది స్వల్పమే, అన్ని విధములమీరు సద్విద్య నేర్చుకొనుడు. కాని డిగ్రీలు, బిరుదులు పొందుటకొరకుమాత్రము విడనాడవలయును. మీ జీవితోద్దేశము విశాలముగ నుండవలయును డాక్టరు సర్. సి. వి రామన్ సర్ బ్రజేంద్ర నాధలు గౌరవనీయులగు శాస్త్రిమున్నగువారు ఇంగ్లండుకు కెన్నియోసార్లు వెడలిరి కాని వారు బ్రిటిష్ డిగ్రీలకొరకుగాదు కాని వారు శాంతిరాయబారులుగను శాస్త్రజ్ఞానము రాజకీయ విషయములగూర్చియే వెడలియున్నారు డిగ్రీలు భారతదేశ విశ్వవిద్యాలయములవి అయినను విదేశములవియైనను వానివలన అంత లాభములేదు

మీరు మీవిద్యాపూర్తిచేసినపిదప గ్రామములకువెడలి మీరార్జించిన విద్య గ్రామవాసులకు బోధించి వారిని ఉన్నతస్థితికి దెందు సెలవు సమయములందుకూడ గ్రామ పునర్నిర్మాణమునకై వ్యయపరచుడు.

విద్యాశాఖ ప్రకటన

మన విద్యాశాఖవారు సిటీకాలేజి, చదరుఘాటు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సన్ ౧౩౩౯ ఫ॥ నుండి క్రింది తరగతులకు ఫీసు హెచ్చించుచు మురాసిలా వ్రాసియున్నారు,

తరగతి	ఫీసు		
౧ ఉస్మానియా మెట్రిక్	౩	౦	౦
౨ " ప్రీ మెట్రిక్	౨	౮	౦
౩ ఆరవ ఫారం	౩	౮	౦
౪ ఐదవ "	౩	౦	౦
౫ నాల్గవ "	౨	౮	౦
౬ మూడవ "	౨	౪	౦
౭ రెండవ "	౨	౦	౦
౮ మొదటి "	౧	౧౨	౦
౯ నాలుగవ స్టాండర్డు	౧	౮	౦
౧౦ మూడవ "	౧	౪	౦
౧౧ రెండవ "	౧	౦	౦
౧౨ మొదటి "	౦	౧౨	౦
౧౩ శిశుతరగతి	౦	౮	౦

ఫీసు ఉచితముగచేయు పద్ధతి

తరగతి	మొత్తముఫీసు నిచ్చువారిలో ప్రతిశతి	సగముఫీసు ప్రతిశతి
ప్రాథమిక తరగతులకు	౧౦	౨౦
మాధ్యమిక "	౨౦	౪౦
ఉన్నత "	౧౫	౩౦

ప్రవేశరుసుము ఆ యాతరగతి ఫీసు అంతయే యుండును.


రెండవ మురాసిలా

ఇది బాల బాలికా పాఠశాలల మొహతెమిముల జారీ చేయబడినది. ఇదివరకున్న ఫీసు చాల స్వల్పమనియు. ఈ శాఖ ఖర్చుల ననుసరించి ఫీసు హెచ్చుచేయుటవసరమనియు తెలుపబడినది ఫీసు దిగువ విధముగ నిర్ణయింపబడినది,—

	నగరములో			జిల్లాలలో		
౧ ఉస్మానియా మెట్రిక్	౨	౪	౦	౧	౪	౦
౨ ,, ప్రీ మెట్రిక్	౧	౮	౦	౧	౦	౦
౩ ఆరవ ఫారం	౨	౮	౦	౧	౮	౦
౪ ఐదవ ,	౨	౦	౦	౧	౪	౦
౫ నాల్గవ ,,	౧	౮	౦	౧	౦	౦
౬ మూడవ ,,	౧	౪	౦	౦	౧౨	౦
౭ రెండవ ,,	౧	౦	౦	౦	౮	౦
౮ మొదటి ,,	౦	౧౨	౦	౦	౬	౦
౯ నాల్గవ స్టాండర్డు	౧	౮	౦	౦	౪	౦
౧౦ మూడవ ,,	౦	౬	౦	౦	౩	౦
౧౧ రెండవ ,,	౦	౪	౦	౦	౨	౦
౧౨ మొదటి ,	౦	౩	౦	౦	౧	౬
౧౩ శిశుతరగతి	౦	౨	౦	౦	౧	౦

ఫీసు ఉచితముచేయు పద్ధతి నగరము

తరగతులు	పూర్తిఫీసు ప్రతిశతి బాలురలో	సగము ఫీసు ప్రతిశతి బాలురలో
ప్రాథమి తరగతులు	౧౦	౨౦
మాధ్యమిక	౨౦	౪౦
ఉన్నత	౧౫	౩౦
	జిల్లాలలో	
ప్రాథమిక	౧౦	౨౦
మాధ్యమిక	౨౦	౪౦
ఉన్నత	౩౦	౪౦



భాషాంతరీకరణ శాఖ

మా ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు ఉర్దూ గ్రంథములను సిద్ధము చేయుటకై నొక తర్జుమా శాఖ యేర్పాటు చేయబడినది. దాని పరిస్థితి యిటీవల మా సమకాలిక ఉర్దూ దినపత్రికలలో వాదోపవాదములకు తావొసగెను. ఏ భాషాభివృద్ధికై యీ శాఖ యేర్పాటు చేయబడెనో యా భాష మాట్లాడు వారును, అభిమానులును పైన పత్రికాధిపతులు విమర్శించుట జూడ యీ శాఖ వలన దేశమునకు లాభమునకు మారుగా నష్టమే కలుగుచున్నదని నిశ్చయమగును.

ఈ తర్జుమా విషయమై రెండంశములు గమనింపదగినవి.

౧. ద్రవ్యనష్టము.

౨. తర్జుమా పద్ధతి.

మొదటి విషయములో నీ పదేండ్ల కాలములో ౩౦౦ గ్రంథములు ౨౦ లక్షల ద్రవ్యముతో తయారైనవని తెలియవచ్చెడి. అనగా సగటున ప్రతి గ్రంథముపై పదివేల రూపాయలు ఖర్చైనవి. అట్లయినప్పటికిని యీ గ్రంథములలో విశేషభాగము పనికిరానివని మా సమకాలిక పత్రిక తెలుపుచున్నది. అన్నియు పనికివచ్చినను పనికి రాకున్నను ఒక్క అంశము గమనింపవలసినది. ఈ గ్రంథములు స్వతంత్ర గ్రంథములు కావు. కేవల భాషాంతరీకరణములే. ఒకరు కష్టపడి సిద్ధము చేసిన గ్రంథములను ముక్కకు ముక్కగా నొక భాషలోనికి పరివర్తనము చేయుటకై ప్రతి గ్రంథముపై ౧౦ వేలు ఖర్చుపెట్టుట చాల నిరసింపదగినది. ఇట్టి పద్ధతులపై ద్రవ్యము వ్యర్థము చేసియు "మేము ౨౦ లక్షలు ఖర్చుపెట్టియున్నామో! ఏమి యీ ప్రజల మాంద్యము. చదువుకొన నొల్లరు" అని ప్రభుత్వము అనవచ్చును. ద్రవ్యమును—ప్రజల కష్టమువలన లభించిన ద్రవ్యమును—పైసా పైసా ఖర్చుపెట్టుట యందు కూడ ఆలోచించి చేయవలసి యుండెను. కాని అట్లేమియు జరుగలేదు.

ఈ సందర్భములో విజ్ఞాన చంద్రికా మండలివారు ఆంధ్ర గ్రంథముల విషయమై చేసిన కృషి కొంచెము వివరించెదము. విజ్ఞాన చంద్రికా వారికి ప్రభుత్వ సహాయము లేదు. వారికి ద్రవ్యమిచ్చు దాతలులేరు. అట్టి వారు సుమారు ౫౦ గ్రంథములను తెనుగులో వ్రాయించినారు. ఈ గ్రంథములు మా హైదరాబాదు మౌల్వీలవలె తర్జుమా తుక్కుకాదు. ఆ విజ్ఞాన చంద్రికా గ్రంథములన్నియు పరిశోధనా ఫలిత గ్రంథములు. ఆంధ్రుల చరిత్రతోను, హిందూ యుగ మహమ్మదీయ మహాయుగ గ్రంథములతోను, అర్థశాస్త్రముతోను, తులతూగు గ్రంథములను నొక్కటైనను యీ తర్జుమా వారి గ్రంథములలో నున్నదేమో చూపించుడు. అట్టి పరిశోధక గ్రంథములకు వేయిరూపాయలైనను నిచ్చిన దాతలేరు.

ప్రపంచములో నెన్నియో విశ్వ విద్యాలయములను చూచినాము. మరియు మా విచిత్ర విశ్వ విద్యాలయము తర్వాత వచ్చిన ఆంధ్ర విశ్వ విద్యాలయమునుగూడ చూచియున్నాము. ఆంధ్ర విశ్వ విద్యాలయమువారు గ్రంథమునకు ౧౦ వేల రూపాయల చొప్పున తెనుగులోనికి అడ్డము వచ్చిన ఇంగ్లీషు గ్రంథమును తర్జుమా చేయించి యుండిన బ్రిటిషు ఇండియాలో నెంతటి విమర్శన వెల్లి యుండునో యూహించుకొనుడు. ఒక్కదినమైనను ఇట్టి తర్జుమా శాఖ జీవించి యుండియుండదు.

ఇక తర్జుమ విషయమున కొంత పరిశీలింతము. ఈ రాష్ట్రములో తర్జుమా అనిన ఉర్దూ తర్జుమా అనియు. భాష అనిన ఉర్దూ భాష అనియు అర్థము చేసికొనవలసినదన్న మాటయే. నూటికి ౯౦పాళ్లు ఉర్దూ రానివారీ రాష్ట్రపు జనులుకాని వీరిభాషను విచారించు పుణ్యాత్ములెవ్వరు. కచ్చేరీలనుండి సమనులుగాని అహకాములుగాని గ్రామజనులకు పంపినపుడు అవి ఉర్దూలో నుండును. పాప మాయ మాయక జనులు తమకు తెలియని గీతలలో నేమియున్నదో యీ విచిత్రపు అక్షరములను దానిని తెచ్చిన మనుష్యులను వారి భాషను జూచి భయభ్రాంతులగుట సహజము ఆ యూరిలోనో లేక పక్క గ్రామములలో యెవ్వరైన మౌల్వీ గారుండిన లేక యెవ్వరైన మౌల్వీ వంటివారుండిన వారితో చదివించుకొని దాని తర్జుమా తమ భాషలో చేసికొందురు. ఇట్టి కష్టముల ననుభవించుచుండువారి భాషకు తర్జుమా గౌరవము అందు గ్రంథమునకు ౧౦ వేలు దొరకు గౌరవము దొరకునుట యొంటె పెదవికి నక్క యాశించి వెంబడి వెంబడి పరుగెత్తునట్లే!

ఈ తర్జుమా శాఖలో తర్జుమా మంచి యీ వేశముతో చేయబడుచున్నదట. మోటారును బుద్ బుద్ అనిరట. మోటారు సైకలును డగ్ డగ్ అనిరట. ఇంకను నిట్టి బుర్బుర ప్రాయపు తర్జుమాలెన్నియున్నవో! సర్వప్రపంచ వ్యాపకములగు ఇంగ్లీషు భాషలోనే జంగల్, గురు, బంది ఖత్తా, ఘీ, టామరిండ్ (సమరెహింద్) మున్నగు నందలకొలది పదములు మార్పులేక మన దేశభాషలనుండి గ్రహించియుండ మన ఉర్దూ వారలు పరదేశపు వాసనయేయుండగూడదని తలచి నట్లున్నది.


ఈ తర్జుమా శాఖలో కేవలము ఉర్దూకు ప్రాధాన్య మిచ్చినందున దేశీయ భాషకు నాశనము కలుగుచున్నది. తెనుగు మరాటీ కన్నడము బాలబాలికలకు తమ మాతృభాషలందు తగిన గ్రంథములు ఈ రాష్ట్ర సంబంధముగునట్టివి లేనందున వారికీ రాష్ట్ర భూగోళ చరిత్రాది విషయములందును పెద్దపెద్ద విద్యార్థులకీ రాష్ట్రపు ఆర్థిక సాంఘిక స్థితులు తెలుపు గ్రంథములు లేనందున వైజ్ఞానిక విషయములందును బోధయగుట కష్టముగానున్నది. ఉర్దూ కన్న నెక్కువగా తెనుగు మరాటీ కన్నడ భాషల యభివృద్ధికై విచారించుటకు జనులకు హక్కు కలదు. ఈ భాషలకు లాభము లేకుండినను ప్రజా ద్రవ్య మా ఉర్దూ భాషా సేవయందైనను క్రమముగా వ్యయము కాకుండుట గర్హ్యమైన యంశము.

ఆంధ్ర భీమాకంపెనీ

ఈ స్వదేశీ భీమా కంపెనీ మచిలీ పట్టణమున స్థాపింపబడి నాలుగు వత్సరములైనది. ఇపుడు అయిదవ సంవత్సరము నడచుచున్నది. ఈ కంపెనీ కార్య నిర్వాహకులు ప్రకటించిన ౧౯౨౯ వత్సరపు నివేదిక వలన సంవత్సరాంతమున రు ౨౯౧౦౦౦౦ ల ప్రొపోసల్సు రు ౧౮౮౫౦౦ ల పాలసీలు మొత్తముండెనని తెలియుచున్నది. ఇంతవరకు దాదాపు ౧౨ వందల పాలసీలు జారి చేయబడినవి. ఈ వత్సరములోనే గవర్నమెంటు సెక్యూరిటీ రెండు లక్షలు పూర్తి చేయబడినది. దీనివలన ఈ భీమా కంపెనీ యెట్టి అభివృద్ధి నొందుచున్నదో తెలియ నగును. ఎన్నియో విదేశ స్వదేశ భీమా కంపెనీలు స్థాపింపబడి యున్న నీకాలమున ఈ భీమా కంపెనీని స్థాపించి, ఇట్టి ఉన్నతస్థితికి దెచ్చిన కంపెనీ కార్య నిర్వాహకు లెంతయు ప్రశంసనీయులు. ఈ కంపెనీ దిన దినాభివృద్ధి నొందుగాక యనియు, ఆంధ్రులందఱును దీనియందే తమ జీవితముల భీమా చేయించెదరు గాక యనియు. కోరుచున్నాము.

ఆగా యార్జంగ్ బహాదురు

మాలుశాఖా కార్యదర్శులగు వీరు నిన్న ఉపకార వేతనము పొందిరి. ఆగా సా॥ దాదాపు పదిహేను వత్సరముల నుండి శాఖయందు పనిచేయుచున్నారు. కీ. శే. ఫసీజంగ్ పిమ్మట వీరు కార్యదర్శులుగ నియమింప బడిరి. వీరుదార స్వభావులు. బీదలయెడ దయగలవారు. వీరు బీదల కధికముగ సహాయము చేసిరని తెలియుచున్నది. వీరిస్థానమున తాత్కాలికముగ నియమింపబడినట్టియు, ఈ శాఖయొక్క సహాయ కార్యదర్శులైనట్టియు, మహమ్మదు ఖురేషి సా॥ ఆగాసా॥ మార్గమునే అవలంబించెదరుగాక యనియు, న్యాయ విచక్షణము, బీదలయెడ కనికరమును, విడనాడకుందురుగాక యనియు, కోరుచున్నాము.



రియాజుకాలు బంతి పందెము

శుక్రవారము నిజాం కాలేజి మైదానమున ఈ పందెము స్పోర్టింగ్ యూనియన్, ఖోషుభాషా క్లబ్బు మధ్య జరిగెను. మొదటివారు ఒక గోలుతో గెలుపొందిరి.

టెన్ని బాస్కెట్ బాల్ పందెము

ఈ పందెము హైదరాబాదు వై. ఎం. సి. ఎ. వెస్లీ గిల్డు [WesleyGuild] మధ్య, శుక్రవారమునాడు జరిగినది. ప్రేక్షకులలో వ్యాయామ శాఖాధ్యక్షులగు ఎఫ్. వెబరుగారు ముఖ్యులు. తుదకు వై. ఎం. సి. ఎ. వారు గెలుపొందిరి. రెవరెండు ప్రీస్టిలీ [Rev priestly] గారు గెలుపొందినవారికి షీల్డును. పతకములును నొసంగిరి.

క్రికెటు పందెము

ఆదివారమునాడు ఉస్మానియా విశ్వవిద్యాలయము హైదరాబాదు క్లబ్బుల క్రికెటు పందెము జరిగినది. హైదరాబాదు క్లబ్బు ఓడిపోయినది.

నిజాం కాలేజివారికి మాంచెస్టరులకును శుక్రవారము రోజు పందెము జరిగినది మాంచెస్టర్సు నోడిపోయిరి.

సోమవారమునాడు చిల్కలగూడెము మైదానమందు ఉస్మానియా యూనివర్సిటీ టీమునకును, రైల్వే క్రియేషన్ క్లబునకు క్రికెటు పందెము జరిగెను. ఈ పందెము నింక పూర్తి కాలేదు.

హైస్కూలు కాలిబంతి పందెము

సోమవారమునాడు వెస్టు పెరేడు గ్రౌండునందు మహబూబు కాలేజికిని, వెస్లీ హైస్కూలునకును, కాలిబంతి పందెము జరిగెను.

స్థానిక వార్తలు

విందు

శనివారమునాడు రాత్రి రెసిడెన్సీ కోఠిలో విందు జరిగినది. నిజాం ప్రభువుగారును హాజరైరి.

రాంపూరు కేబినెట్ సభా ప్రతినిధులు

నవాబు హైదరునవాజు జంగ్ బహాదురు మెహిదీ యార్ జంగ్ బహాదురు సర్ అమీను జంగ్ బహాదుర్ సిమ్లానుండి ఆదివారమునాడు వచ్చిరి.

కాలపరిమితి హెచ్చించుట

నిజామాబాదు ఆసుపత్రి సర్జనులగు డాక్టర్ కరుబద్దీన్ సా॥ ఉద్యోగకాలపరిమితియందు ౧౩౪౦ ఫ॥ అబాను ౧ తేదినుండి ఫర్వర్దిన్ నెల ౯ తేదివరకు మొత్తము ౩ నెలలు ౨౦ రోజులు హెచ్చింపబడినవి.

గీతోపన్యాసములు

స్వామి యోగేశ్వరానందగారు ప్రతి మంగళవారము సాయంత్రము ౬-౪ గంటలకు ఆల్వర్టు పఠనాలయమున గీతపై నుపన్యసించెదరు.

అంత్యసంస్కారము

హుసేన్ సాగరులో మునిగిపోయినవారు జె. ఇ. పి ట్స్. మేజరు స్ట్రోకర్ అని తెలిసినది. వీరి శవములు సైనిక గౌరవములతో పూడ్చివేయబడినవి.

ఫీల్ఖానాలో ఉపన్యాస సభ

కొంతకాలమునుండి ఫీల్ఖానాలో దేవీపూజ సాత్త్విక పద్ధతులపై జరుగుచున్నది. మహాదేవుని ఆలయమునందు సాయంత్రము ౬ గంటలకు సభ సమావేశమైనది. అంతకుపూర్వమే ఈ రక్షా భజనమండలివారు జనసమూహములో కీర్తనములు పల్కుచుండిరి. బోనములు మొదలగు తెచ్చుచున్నవారి ఫొటోలు తీసికొనుటకూడ జరిగెను. సభకు మా॥ హనుమంతరావు గారధ్యక్షులుగ నెన్నుకొనబడిరి. తరువాత జీవరక్షమండలి ప్రచారకులగు శ్రీగురు ప్రసాదుగారు సాత్త్వికపూజ శాకాహారములయోగ్యతనుగూర్చియు, శ్రీయుత కృష్ణస్వామి ముదిరాజుగారును హిందీభాషయందు పన్యసించిరి. అంతలో విఖ్యాతదేశసేవా పరాయణులగు పండిత కేశవరావు [పూర్వపు హైకోర్టుజడ్జి]గారు దయచేసిరి. వారును యుక్తియుక్తముగ సాత్త్విక పూజాపద్ధతి నారంభించిరి. అబ్బాను వారిని ప్రశ్నించి జీవరక్షణముయొక్క ప్రాశస్త్యమును వెల్లడించిరి తదనంతరము శ్రీయుత లాల్ సెట్టి లింగన్న గుప్తగారు సాత్త్వికపూజావిషయములో వైశ్యులు తోడ్పడవలసిన యవసరమును దెల్పుచు గంభీరముగా నుపన్యాసము నిచ్చిరి. తుదకు అధ్యక్షులు ఫీల్ఖానాలోని మహాశయుల కృషిని శ్లాఘించుచు సభను సమాప్తమునకు దెచ్చిరి. శ్రీయుత కృష్ణస్వామి ముదిరాజుగారు కృతజ్ఞతాభివందనము లర్పించుచు బాజారువారి పక్షమున అధ్యక్షులను ఉపన్యాసకులను పుష్పమాలాలంకృతులను జేసిరి. రాత్రి ౯ గంటలకు సభ ముగిసినది.

ఆర్థికశాఖ

నిజాంప్రభువుగారి ఫర్మానుసారము ఆర్థికశాఖ సహాయ కార్యదర్శులగు జగ్గీగారి స్థానమున బి. రామా పూర్ణ్యాలాగారు తాత్కాలికముగ నొక సంవత్సరము రు॥ ౭౫౦ వేతనముపై నియమింపబడిరి. వీరు పనిబాగుగా చేసినచో ముందు ఆలోచింపబడును.

విరాళము

ఆర్థశాఖాధ్యక్షుల అభిప్రాయానుసారము అఖిలభారత ఒరియంటల్ కాన్ఫరెన్సు ప్రతిసమావేశమునకు వేయి రూపాయిల విరాళమొసగుటకుగాను మంజూరు చేయబడినది.

నాగరుకర్నూలు డివిజన్ ఆఫీసరు

అమీరలీఖాన్ సా॥ ఎచ్. సి. ఎస్ రెండు సంవత్సరములకొరకు అమరచింత సంస్థానమునకు మార్చబడిరి, వీరికి ప్రతినెల రు. ౨౦౦ అలౌన్సు నొసగబడును. కంట్రిబ్యూషన్ సంస్థానమువారే చెల్లించెదరు.

సుబ్బాస్టర్ గారు

సిటీకాలేజి ఇంగ్లీషు లెక్చరారులగు వీరికి రెండుసంవత్సరముల సెలవు సగము వేతనముపై అంగీకరింపబడినది. వీరున్నతవిద్యకై పోవుచున్నారు.

విద్యాపరికరములు

ఓరంగల్లు సూబాలోనున్న మాధ్యమిక ప్రాథమికపాఠశాలలకు పరికరములు కొనుటకుగాను తొమ్మిదివేలరూపాయిలను ఇంజనీరింగ్ శాఖలకై ఒక యంత్రమును కొనుటకు రు ౧౨౦౦౦ లు అంగీకరింపబడినవి.

రాజకీయశాఖ

ఈ శాఖయందలి మొదటితరగతి యుద్యోగియగు పరమేశ్వరయ్యరుగారికి ప్రతినెల రు ౬౦ లు స్పెషల్ అలౌన్సు నిచ్చు టాజ్ఞాపింపబడినది.

ప్రభుత్వ వకీళ్ళకు ప్రతిఫలము

ప్రభుత్వన్యాయవాదులకు కొన్ని సమయములలో మొకద్దమాల పైరవీకి జిల్లాలకు పోవలసియుండును. అప్పుడువారి సొంత మొకద్దమాలకు నష్టము కలుగుచుండును కావున వీరి జిల్లాలకు పోవునపుడు రెండవతరగతి రైలుచార్జియు వకీలుకు ప్రతి మొకద్దమాకు రు ౨౫ లును సహాయవకీలుకు ప్రతి మొకద్దమా రు ౨౦ లును ప్రతిఫలము నిచ్చుట కాజ్ఞాపింపబడినది.

గ్రాంటులు

దిగువ పాఠశాలలకు మరిమూడు సంవత్సరములకు ప్రతినెల గ్రాంటు నొసంగునట్లు ఆజ్ఞాపింపబడినది:

౧ ఉస్మానియపాఠశాల బాల్లరు రు. ౧౦౦
౨ ఆంగ్లోవర్నాకులర్ స్కూలు " ౭౫
౩ మహబూబ్ కాలేజి సికింద్రాబాద్ ౫౦౦

మార్పులు

ఇంజనీరింగ్ శాఖయందు దిగువ అధికారుల మార్పులు జరిగినవి.

౧ అన్వరుల్లా సా॥ నగరమునుండి రాయచూరునకు.
౨ గిడ్వల్ గారు రాయచూరునుండి హైదరాబాదకు సహాయప్రధాన ఇంజనీరుగను.
౩ గోపాలన్ గారు హైదరాబాదు మొహాతె మిమలుగను,
౪ ఎస్. యూసుఫ్ సా॥ హైదరాబాదునుండి నిజాంసాగరు ప్రాజెక్టుకు,
౫ ... యకలీ సా॥ నిజాంసాగరునుండి హైదరాబాదకు

న్యాయశాఖ

సయ్యదు కమాలుద్దీన్ హుసేన్ ఖాన్ సా॥ మదద్గారుకు ౧౫ రోజులు షహరేవరు ౩౧ వ తేదీ వరకు సెలవంగీకరింపబడినది. వీరి స్థానమున రిజిస్ట్రారులగు మహమ్మదు తురాబలీ సా॥ ను, వీరి బదులు ముంతెజిములగు గౌస్ మిర్జా సా॥ పనిచేయుదురు.

గొప్పవిందు

సర్ అమీన్ జంగు బహాదురు భవనమున మిసెస్ ... సంఘాలుగారు ఇంగ్లీషు నాటకములనుండి కొన్ని భాగములు చదివి వినిపించిరి. సభకు నగరమునందలి అధికార ప్రముఖులందరును వచ్చిరి. ఆగంతకుల కుపహారములొసగబడినవి.

కే. శే. శేషయ్యగారు

నిజాం రైల్వే అక్కౌంటు శాఖ యుద్యోగులగు వి. ఏ. శేషయ్యగారు శుక్రవారమునాడు కీర్తిశేషులైరి. వారి గౌరవార్థము రైల్వే అక్కౌంటు శాఖ నాడు మూసివేయబడినది.

బియ్యపు దానము

చిక్కడ ఉల్లాసప్పం వాస్తవ్యులును వైశ్యులును అగు వి॥ వెన్నయ్య శ్రేష్ఠిగారు తమ గృహప్రవేశ సందర్భమునందు జేయు అగ్నిష్టోమ మను క్రతువునకు ఇసామియా బజారులో గల శ్రీ. మిరియాలు రామలింగం గారు ౧౦౦ పల్లాల బియ్యము నిచ్చుటకుల వాగ్దత్తము యిచ్చినారు! కొంత ద్రవ్యము సహాయమొసగ్గునటుల సిల్ ఖానా వైశ్య ప్రముఖులు చెప్పియున్నారని కైలాస లక్ష్మయ్యగారు తెలుపుచున్నారు.

స్కౌటు తనిఖీ

సోమవారమునాడు అధ్యక్షులగు ఎస్. ఎంవాకీ సా॥ అఫ్జల్ సాహెబ్ ట్రూపును తనిఖీ చేసిరి!

కంటోన్మెంటు బోర్డు సమావేశము

సికింద్రాబాదు కంటోన్మెంటు బోర్డు సమావేశము శనివారమునాడు జరిగినది. బ్రిగేడియర్ ఎస్, ఆర్ హెడ్లాం (Hedlam) సి. బి. సి. ఎం గారిని సభ్యులు ప్రశంసించిరి. తాత్కాలికముగ మూడు నెలకై కొలువులు శుభ్రపరచు పనివారలను నేర్పాటు చేయుట కంగీకరింపబడెను. లెజ్ క్రాసు సంఘమునకు నల్లగుట్టవద్ద భూమి కవులుకై నిచ్చుటకుగాను రెసిడెంటుగారికి సిఫార్సు చేయబడెను. అరకమును అయ్యంగారిని హెడ్ క్లర్కుగ నియమించిరి: మహావీర ఫొటో ప్లేయ కంపెనీకి సికింద్రాబాదు బొల్లారం తిరుమలగిరిలో సినిమా ప్రదర్శనములకు లైసెన్సు నొసగబడెను. కంటోన్మెంటు రోడ్డు గుత్తా లిచ్చుట కంగీకరింపబడినది.

ములుగు తహసీల్దారు

మొహిజుల్ హార్ సా॥ సెలవు నైకొనినందున వారిస్థానే మొహిద్దీన్ సా॥ తాత్కాలికముగ నియమింపబడిరి,

ప్లేగు

మార్వాడి బజారులో ప్లేగు వ్యాధి సోకిన ఎలుకలు కన్పట్టుచున్నవని ఆరోగ్య శాఖాధికారులు వ్రాయుచున్నారు

నగర జనన మరణ పట్టిక

అమర్దాదు నెలలో ౭౧౯ శిశువులు జన్మించిరి. ౯౭౧ గురు ఒక సంవత్సరములోపలి వారే మరణించిరి. ౯౬౨ బజారు కుక్కలు చంపబడినవి. ౫౫౫ మశూచికపు టీకాలు తీయబడినవి: ఈ నెలలో మశూచికముచే ౯గురును జ్వరముచే ౧౧౦౩ గురును, శాంతి భేదిచే ౩ గురును ఇతర వ్యాధులచే ౨౯౫ గురును మరణించిరి.

నవాబు ఆగాయార్జంగు బహాదురు

మాల్గుచారీ మొతెమదులగు వీరు నిన్న సాయంత్రము నాలుగు గంటల ఉపకార వేతనముపై తొలగిపోయిరి. మాలుశాఖా మంత్రులగు గ్రెంచ్ గారును అధ్యక్షులగు టాస్కరు గారును ఇతర చిన్న పెద్ద యుద్యోగులందరును వీరిని వీడ్కొలిపిరి. ఆబ్కారీ శాఖాధ్యక్షులగు జగ్గోహానలాలుగారు మంత్రిగారికిని అధ్యక్షులకును ఆగా యార్జంగ్ బహాదరుకును పూలహారములు వేసిరి. అబ్కారీ శాఖా మొంతెజిం అగు మహమ్మద్ కాజిం సా॥ అలీ సా॥ యుదార స్వభావమును వర్ణించుచు కొన్ని ఉరుదూ పద్యములను జదివిరి. దీనికి ఆగా సా॥ జవాబు నిచ్చుచు అందరికిని కృతజ్ఞత దెలిపిరి, శాఖాధ్యక్షులు, న్యాయ స్వభావులు కనుక యుద్యోగులు భయపడవలదని చెప్పిరి.

వీరికి రు౭౫౦ ఉపకార వేతనము దొరకును. ఆయనను వీరు అస్మాన్ జా॥ పాయిగాకు అధ్యక్షులుగ నియమింపబడిరని తెలియుచున్నది. ఆగా యార్జంగ్ బహాదురు స్థానమందున్న నాందేడు తాలుక్దారులగు రహీముల్లా సా॥ గూర్చి శాఖాధ్యక్షుల ఆలోచన యందున్నదట. ప్రస్తుతము మదద్గారులగు కురేషి సా॥ పనిచేయుదురు. వీరు నిన్న ఆగా సా॥ నుండి చార్జి గైకొనిరి. అనంతరము ఛాయా పటము తీయబడినది. కురేషి సా॥ బదులు అహమద్ మొహియుద్దీన్ సా॥ ఎచ్ సి. ఎస్ పనిచేయుదురు,

దివానీబల్దా

దివానీబల్దా న్యాయాధిపతుల కోర్టులలో విద్యుచ్ఛక్తి పంఖాలు పెట్టుట కంగీకరింప బడినది.

నిజాంప్రభువుగారు

వీరు సోమవారమునాడు సాయంత్రము ఖైరత్ ... సా॥ గృహమునకు విచ్చేసిరి. వాజవిదన పిమ్మట రాత్రి ౧౦ గంటలకు మరలివచ్చిరి.

దక్కా

ఇదివరలో పోలీసువారలచే గాయములునొందిన అబ్దుల్ స్టార్ చార్యాగారు మరణించిరి. పికెటింగు చేయుచున్న ౧౧ మంది అరెస్టుచేయబడిరి. విద్యార్థులు రేపు ౫ రోజులవరకు పాఠశాలలకు పోకూడదని తీర్మానించిరి.

ఆటవీశాసన దిక్కారము

మధ్యరాష్ట్రమున ఆటవీశాసన దిక్కారముమందు వేల గొలది జానపదులు చేయుచున్నారు. ప్రేమగిరి కొండపై గడ్డి కోత ప్రారంభించిరి.

వివిధవార్తలు

తూర్పు ఆఫ్రికా ఏక నియోజక వర్గము

తూర్పు ఆఫ్రికాలో అన్ని సంఘములవారికిని గలసి యొకే నియోజకవర్గ ముండవలయునని అచటి యూరోపియనులు ఆమోదించిరని తెలియుచున్నది,

ఆంగ్ల వస్త్రములు

వర్తకులు ఆంగ్లవస్త్రములు తీసికొనుటకు నిరాకరించి నందువలన బొంబాయి రేవులో ౫౦ వేల పెట్టెలు పడియున్నవట.

చెరసాలలో నిరశన వ్రతము

అలీపూరు (వంగ) చెరసాలలో జరుగుచున్న నిరశన వ్రతము వలన పెక్కు వంగ నాయకులు నిరసస్థితియందున్నారని తెలియుచున్నది.

ఉత్తరసింధులో అమిత వర్షము

ఉత్తర సింధులో ఈ ౫-౬ రోజులలో అమితవర్షము కురిసినది. షికార్పూరు, లర్కానా పురములకు జలప్రళయము ఒకమైలు దూరమున నున్నది. కలెక్టరు ఈ పురములవారిని యిండ్లు ఖాళీచేసి పోవుటకు ప్రకటన గావించెను. ౨౨ వ తేది వార్తవలన జలప్రవాహము షికార్పూరును చేరుకొనెననియు, ౩౫ వేల మంది కరాచి, క్వెట్టాకు వెడలిపోయిరనియు, రైల్వేలైను చాలచోట్ల తెగిపోయినదనియు, తెలియుచున్నది.

బొంబాయి నగరాభివృద్ధి సంఘము

ఈ సంఘమువారు తమ యాజమాన్యమునందున్న గృహములు కల్లు, సారా దుకాణములను పెట్టుటకై నివ్వరాదని తీర్మానించిరి. వీరు ఈతచెట్లు గీయు తెనెన్సులనుకూడ రద్దుపరచుటకు నిశ్చయించిరి.

క్రొత్త జైలు

వంగరాష్ట్రమున నిర్బంధింప బడుచున్న సత్యాగ్రహుల సంఖ్య హెచ్చుచుండుటచే దండంలో నొక క్రొత్త చెరసాల నేర్పాటు చేయబడినది!

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ

ఈ సమావేశము నేడు బొంబాయి నగరమున జరుగును. ఇందు యేమి చర్చించబడునో రహస్యముగ నుంచబడినది, అయినను బహిష్కారణోద్యమము గూర్చియు పన్నుల నిరాకరణము గూర్చియు, ఆలోచింపబడునని తెలియుచున్నది. ఈ సమావేశము ౪, ౫ రోజులు జరుగునట, ౧౧ గురు సభ్యులు వచ్చెదరు, పటేలుగారును, జయరాందాసు దౌలతురాంగార్లును బొంబాయికి నిన్న చేరిరి.

నిరుద్యోగులగు నేతగాండ్రు

కోయంబత్తూరునందు ౧౦ వేల పట్టుపనుల నేతగాండ్రు పనిలేక యున్నారని ప్రకటింప బడినది.

మీరాబాయిగారు

వీరు ఖాదీ ప్రచారము చేయుటకుగాను అలహాబాదకు వచ్చిరి. ఇచట యెనిమిది రోజులుండెదరు.

కోహిడమాక్ యుద్ధసన్నాహము

బచ్చెసకా పక్షమువారు మరల యుద్ధసన్నాహము చేయుచున్నట్లు కోహిడామాక్ వార్తలు దెలుపుచున్నవి.

ఇటలీ భూకంపము

ఇటీవల భూకంపము వలన ఇంత వరకు కాలిసిన మరణ సంఖ్య ౮౦౫౯ వేలు. ౫౦ వేల మంది డేరాలు వేసికొని యున్నారు. వేలకొలది గృహములు నాశనమైనవి.

వెల్లూరు స్త్రీల జైలు

ఈ జైలులో ఒక స్త్రీ కలరా తగిలి మరణించినది. మరి యిద్దరు వ్యాధిగ్రస్తులై యున్నారట. ఇచట ఖైదీల సంఖ్య హెచ్చుగా నుండుటచే స్థలము సరిపోవు చుండుట లేదట.

త్రాగుడు మానుకొను ప్రతిజ్ఞ

త్రివేంద్రమునందు అఖిల కేరళ నేతాయి సంఘము సమావేశము జరిగినది. అందు పూర్తిగ త్రాగుడు మానినవారు మాత్రమే సంఘ సభ్యులుగ నుండు జాలుదురని తీర్మానింప బడినది.

బాల్డ్విన్ గారి జోస్యము

బాల్డ్విన్ గారు కన్సర్వేటివ్ ప్రభుత్వ మంత్రులుగా నుండిరి. వీరు లండను నగరమున మాట్లాడుచు కార్మిక ప్రభుత్వము ఆరు మాసములలో కూలునని చెప్పిరి. కన్సర్వేటివులకు పారిశ్రామిక సంరక్షణ విధానమే ప్రథమ కర్తవ్యమనియు, స్వపక్షమువారు ప్రభుత్వమునకు వచ్చినచో డొమినియనులతో పరస్పర సౌకర్యముల నేర్పాటు చేసికొని ఈ పద్ధతి నిక్కముగ నాచరణయందుంచెదమని వాక్రుచ్చిరి.

సప్రూజయకరు రాయబారము

వీరు నెహ్రూగార్లను దర్శించిరి వారు గాంధీజీకి లేఖ వ్రాసిరి

మితవాద నాయకులగు సర్ తేజ్ బహదురు సప్రూ, ఎం, ఆర్, జయకరుగార్లు బొంబాయి నగరమునుండి అలహాబాదకు ఈనెల ౨౭ వ తేదిన చేరిరి అనాడు మధ్యాహ్నము వారు నైనితాలు జేలునకు వెడలి, పండిత మోతీలాల్ నెహ్రూ జవహరలాలు నెహ్రూ గార్లతో నాలుగున్నర గంటలసేపు మాటలాడిరి మరల ౨౮ వ తేది నెహ్రూగార్లతో సంభాషించి దిగువ ప్రకటన గావించిరి.

మేము పండిత మోతీలాలు నెహ్రూ, జవహరిలాలు నెహ్రూ గార్లతో నేడు నైనితాలు జేలునందు నాలుగు గంటలు సంభాషించితిమి. మాకు దెలిసినంతమట్టుకు వారికన్ని విషయములను తెలిపితిమి వారితో ప్రస్తుతస్థితిగూర్చి చర్చించితిమి వారు మాకు మహాత్మాగాంధీ గారి కిచ్చుటకుగాను నొకలేఖ నిచ్చియున్నారు దీనిని జయకరుగారు పూనాకు గొనిపోయెదరు ఇపుడు నింతకన్న హెచ్చు నేమియు తెలుపజాలము.

జవహరిలాలు నెహ్రూగారు

పట్నా

ఇచట పలువురు నాయక ప్రముఖులపై కేసులు జరుగుచున్నవి ఇందు స్త్రీలలో హసన్ ఇమాంగారి వారి కుమార్తెయు గలరు.

తెణుకు

నలుగురు వలంటీరులు అరెస్టు చేయబడిరి, వీరికి ౬ నెలల కఠినశిక్ష నొసంగబడినది.

అహమదాబాదు

కల్లుదుకాణములవద్ద పికెటింగ్ చేయుచున్నందున ౧౬౨ గురు కార్మికులు అరెస్టుచేయబడిరి

లాహోరు

ఇచటి వర్తకులకును, కాంగ్రెసువారికిని ఒడంబడిక కుదిరినది. మూడు మాసములవరకు విదేశవస్త్రముల నమ్మమని వర్తకులు ప్రతిజ్ఞా పత్రములపై సంతకములను జేసిరి

మిదునాపూరు

ఇచట యెనమండుగురు చౌకీదారులు తమ పదవులకు రాజీనామాల నిచ్చిరి. ఇంకను పెక్కండ్రు ఈ పదవులు విడువనున్నారని తెలియుచున్నది

డిల్లి

బులండ్‌షహరు నివాసులగు పండిత రామచంద్ర శర్మగారు ౧౭ రోజులు భోజనము మానివేయుటచే మరణించిరట.

నెల్లూరు

ఇద్దరు వలంటీరులకు నాలుగునెలల కఠినశిక్షయు రు ౨౦౦ జుర్మానాయు విధింపబడినది. కల్లుదుకాణముల పాటలుపాడువారు లేకుండిరి అనుదుకాణములే నొసంగబడినవి.

వంగరాష్ట్ర కాంగ్రెసు సంఘము

పోలీసువారీ కార్యాలయమునకు వచ్చి ౪౭ మంది వలంటీరులను అరస్టుచేసిరి.

స్వాతంత్ర్యసమరము

బ్రోచి

ఇచట కల్లుదుకాణములవద్ద పికెటింగు చేయుచున్న ౯ గురు వలంటీరులు అరెస్టుచేయబడిరి

సాంగమనేరు (మధ్యరాష్ట్రము)

ఆటవీ శాసనోల్లంఘనము జేసిన ఐరువురు నాయకులకు ౧౦ నెలల కఠినశిక్షలు విధింపబడినవి.

బొంబాయి

పోర్టు పరిసరమున పిక్కెటింగ్ చేసిన ౨౧ గురు వలంటీరులకు ౨ మాసములనుండి నాలుగు మాసముల వరకు కఠినశిక్షలు విధింపబడినవి

ఇచట జరుగుచున్న గుఱ్ఱపు పందెములకు పోగూడదని వలంటీరులు బోధించుచు పికెటింగ్ సలుపుచున్నారు అందుచే ప్రేక్షకులు తగ్గుచున్నారు. విదేశవస్త్రముల పికెటింగ్ చేసిన ౧౦ మంది వలంటీరులు శిక్షింపబడిరి.

లుధియానా

ఇచట బాలభారతసభ. కాంగ్రెసు, నౌజవానుసంఘములచే యూరేగింపు తీయబడెను. పోలీసులు లాఠీలతో కొట్టిరి ౪౦ మందికి గాయములు తగిలినవి. ౧౪ కాంగ్రెసు వలంటీరులు అరెస్టుచేయబడిరి.

గుంటూరు

ఈపురమున గాంధీటోపీలు ధరించినందున ఆయిదుగురు అరెస్టుచేయబడిరి. ఇట్టి టోపీలు పెట్టుకున్న పిల్లలనుకూడ అరెస్టు చేసియున్నారు

పండిత మోతీలాలు నెహ్రూగారు

వీరు మహాత్మాజీ లేఖజూచుకొని సప్రూజయకరు గార్లతో చర్చించి మరల మహాత్మునికి లేఖ వ్రాసి సంపిరి.

కంచీ

సెక్షను ౧౪౪ ఉల్లంఘింపబడినదని ముగ్గురు అరెస్టు చేయబడిరి ఆరునెలల కఠినశిక్ష విధింపబడినది

బొంబాయి వర్తకుల నిశ్చయము

బొంబాయి నగరమునందలి వస్త్రవ్యాపారులు కొంతకాలమువరకు వ్యాపారము చేయుటకుగాను తీర్మానించిరి. దేశీయుల కోర్కెలు ప్రభుత్వమువారు తీర్చువంతవరకీ హరతాళము జరుగును, ఈ వర్తకసంఘము ప్రతిసంవత్సరము ౨౦ కోట్ల రూపాయిల విదేశవస్త్రముల వ్యాపారము చేయును. దీనికి ౫౦౦ మంది సభ్యులు గలరు.

కోయంబత్తూరు

ఇచట ౧౪౪ సెక్షను నుల్లంఘించిన ౨౦ మంది వలంటీరులకు శిక్షలు విధింపబడినవి

కలకత్తా

ఇచట స్త్రీలు విదేశవస్త్ర దుకాణములవద్ద పికెటింగ్ జేయుచున్నారు పోలీసుకమిషనరు ఉత్తరువు నుల్లంఘించుచు వీరు యూరేగింపు బయలుదేర దీసిరి.

లిబర్టీ, అడ్వాన్సు పత్రికలకేసు వాయిదా వేయబడినది, కాంగ్రెసుసంఘ కార్యదర్శికి ౬ నెలల కఠినశిక్ష విధింపబడెను. కాలేజీల పికెటింగ్ జరుగుచున్నది. వంగరాష్ట్రీయ కాంగ్రెసు సంఘమును పోలీసువారు సోదాచేసి ౯ వలంటీరులను అరెస్టుచేసిరి విదేశవస్త్రముల దుకాణములవద్ద పికెటింగ్ చేయుచున్నందున ౨౦ మంది స్త్రీలు అరెస్టు చేయబడిరి

ఆరోగ్యము: వైద్యము.

ఆరోగ్యవిధానము

మన దేశములో చెక్కు జనులు ఆరోగ్య సూత్రములు దెలియక అనేక వ్యాధుల పాలగుచున్నారు. వ్యాధి సంభవించిన పిదప చికిత్స చేయుటకన్న వ్యాధి రాకుండ తమ శరీరమును కాపాడుకొనుట ఉత్తమ సాధనము. వ్యాధి వచ్చిన పిదప చికిత్సకై ధనవ్యయమగును, కాని ఆరోగ్య పద్ధతులపై నడచుటకెట్టి డబ్బు అవసరములేదు. శ్రద్ధ కావలసి యుండును. దిగువ ఆహారాదుల గూర్చి ముఖ్య సూత్రములు వ్రాయబడినవి. దేశీయులు వానిని ఆచరణయందుంచి సర్వదా ఆరోగ్యవంతులును, దీర్ఘాయుష్మంతులును, నైయుండెదరు గాక!

ప్రతి స్త్రీయును, పురుషుడును బ్రాహ్మముహూర్తమున మేల్కొనవలయును. అయిదు గంటలనుండి సూర్యోదయముగు వరకు బ్రాహ్మముహూర్తమనబడును. ఈ కాలమున నిదురించిన అనారోగ్యము కలుగును. మేల్కొనిన వెంటనే మూత్రపురీషములను విడువవలయును. మూత్రము చేసినపుడు నాలుగు సార్లును మలవిసర్జన చేసినపుడు తొమ్మిది సార్లును ఆచమనము చేయవలయును.

దంతధావనము

అనంతరము దంతధావనము చేయవలయును. దీనికై ఉత్తరేణు వేప కానుగు మామిడి దానిమ్మ బ్రెంక చండ్ర పుల్లలుపయోగించవలయును. వీని రసమువలన నోటిలోయుండు దుర్గంధము చిగుళ్ళవాపులు మున్నగునవి పోవును. ఈ పుల్లలు అరంగుళముకు పొడవు యుండవలయును. వీని మొదలు దంచానచెలెకి ప్రతి దంతమును తోమవలయును. పిమ్మట నాలుక గీయవలయును పదహారు సార్లు ఆచమనము చేయవలయును. సూర్యోదయమైన పిమ్మట ముఖము కడుగుకొనకున్నచో అనేక వ్యాధులు సంభవించును. ప్రస్తుతము బజారులో దొరకుచున్న పల్లుపొడులు వాడకూడదు. బ్రష్‌లతో కూడ తోమరాదు.

స్త్రీ పురుషులు ప్రతిదినము వ్యాయామము వ్యాయామముచే బలసత్వములు కలుగుటయేగాక వ్యాధులు సంభవించవు. దుర్బల శరీరులకే ఎక్కువ వ్యాధులు కలుగుచుండును. జీర్ణశక్తి తగ్గుచుండును. కనుక కనీసము ౧౫ నిమిషములైనను ప్రతివ్యక్తి ఏ వయస్సు వారైనను వ్యాయామము చేయవలయును.

స్నానము

నిత్యము స్నానముచేయవలయును. ఇందుకై వేడి నీటినైనను చల్లనీటినైనను ఉపయోగించవచ్చును. చల్లనీటితో స్నానము చేయువారు సూర్యోదయము కాకమున్నే చేయవలయును. దుర్బల శరీరులు వేడి నీటితోనే స్నానము చేయవలయును. వారమున కొకసారి అభ్యంగనము చేయవలయును. నిత్యము చల్లనీటితో స్నానము చేసినను అభ్యంగనము మాత్రము వేడి నీటితో చేయవలయును. తైలము సిరస్సునకు చెవులు ముక్కు కన్నులకును పాదములకును బాగుగ రాచుకొనవలయును.

దైవ ప్రార్థన

ప్రతివ్యక్తికిని దైవప్రార్థన చేయుట ముఖ్య ధర్మము ఇది వారివారి ఆచారములు మతము విశ్వాసములను బట్టియుండును. కనీసమిందుకై అరగంటయైనను వ్యయపరచ వలయును.

ఉపాహారము

ఈ కాలమున సాధారణముగ అందరికిని తేనీరు కాఫీ పుచ్చుకొనుట అభ్యాసమై పోయినది పరిగడుపున దీనిని పుచ్చుకొనుటచే దేశీయులు దుర్బలులగుచున్నారు. తేనీరు కాఫీ అలవాటు కలవారు యేదైన మంచి పదార్థము మొదలు తిని పిమ్మట తేనీరు త్రాగవలయును. పాలయినను లేక బాదామీల హరీరా అయినను ఉదయము త్రాగుట శరీరారోగ్యమునకును వీర్యవృద్ధికిని చాలా శ్రేష్టము ఉదయము తైలముతో చేసిన పిండివంటలు తినరాదు.

తాంబూలము

తాంబూలము సహితము అలవాటు కలవారు ఉపాహారము సేవించిన పిదప ఆరు తమలపాకులను అనప బద్ద యంతసున్నము వక్క పచ్చకప్పూరము జాజికాయ లవంగములు మూడు నాలుగు కలిపి వేసుకొనవలయును. దీనిని నమలినచో మొదటిసారిని రెండవసారిని వచ్చు రసమును ఉమ్మివేయవలయును. కొందరికి తమలపాకుతో పొగాకు లేక జర్దా వేసుకొను అలవాటు కలదు దీని వలన కఫము హరించినను కొన్ని చెరుగులు కలవు. పొగాకు నలవాటు లేకుండయే యుత్తమము పొగాకు పీల్చుటకూడ ఆరోగ్యకరముకాదు. ఈ అలవాటు సాధ్యమగు నంతవరకు తగ్గించుటకును లేనివారు ప్రయత్నింప కుండుటకును కోరుచున్నాము.

భోజనము

భోజనము తొమ్మిది గంటలు మొదలుకొని పన్నెండు గంటలలోపల చేయవలయును. మనము తిను నాహారమును బాగుగ నమలి మ్రింగ వలయును. మనముతిను బియ్యములో సత్తువ నిచ్చుశక్తిలేదని పరిశోధకులు తెలుపుచున్నారు. అందువలన గోధుమలు, తెల్లజొన్నలు రొట్టె అన్నముతోకూడ వాడుట శ్రేష్టము. నిత్యము ఒకేవిధమైన ఆహారము తినరాదు. నీరుగల పదార్థములు చాలనుండరాదు. ఆచార్యరాయగారు చెన్నరాష్ట్రమువారి ఆహారము చాలనీరసమైనదని నుడివియున్నారు. వీలయినవారు నీరుగల సాంబారు, చారు, మున్నగునవియే అధికముగ వాడుదురు. పప్పులు, కూరగాయలలో దేహమునకు బలమిచ్చుశక్తి నధికముగ గలదు కంది, పెసర, మినప, పప్పులు, శ్రేష్టమైనవి. వీనిని పొట్టుతోనే వాడవలయును. శనగ, బొబ్బెర, బఠాణీ మున్నగుపప్పులు వాతము చేయును. కనుక వీనిని యెల్లప్పుడుపయోగింపరాదు. కూరగాయలలో దిగువ వ్రాయబడినవి ఆరోగ్య కరములు:—

కాయలు.	కూరలు
బీరకాయ	మెంతికూర
ఆనగపుకాయ వల్లది	పొన్నగంటికూర
పొట్లకాయ	చేమకూర
బుడమకాయ	పాలకూర
బెండకాయ	చక్రవర్తికూర
అవిశెకాయ	పులిసింతకూర
అరటికాయ	గంగపాయలికూర
వంకాయలు లేతవి	సన్నపాయలికూర
నేతిబీరకాయ	దుంపబచ్చలకూర
దోసకాయ	తోటకూర
సొరకాయలు లేతవి	

దుంపలు

చేమగడ్డ

పెండలము

కంద

గోబీ

ఆలుగడ్డ (కొద్దిగ వాతము)

ఉల్లిగడ్డ

ఎల్లిగడ్డ

ముల్లంగిగడ్డ

భోజనానంతరము అయిదు తమలపాకులతో యింతకు పూర్వము చెప్పిన వస్తువులతో తాంబూలము వేసికొనవలయును. భోజనము చేసి నతరువాత పరుండరాదు. వృద్ధులు శిశువులు దుర్బలశరీరులు సంభోగము చేసినవారు తప్ప ఇతరులు పగటిపూట పరుండరాదు. భోజనముచేసిన తరువాత అరగంటవరకే పనియు చేయరాదు.

ఫలాహారము

సాయంత్రము మూడునుండి అయిదు గంటలవరకు గల మధ్యకాలమున పండ్లుతినవలయును మనో పరిశ్రమ చేయువారలు తేనీరు పుచ్చుకొనిన అలసట దీరును. ఉదయము పుచ్చుకొనుటకన్న ఈ కాలములో తేనీరు పుచ్చుకొనుట శ్రేష్టతరము. ఆరోగ్యకరము. ఫలాహారమువిరివిగా పండ్లు తినుటలు మొక్కుట మానిరాము. దీనివలన యెక్కు వ్యాధులు సంభవించును.

ఖేలనము

యువకులు సాయంత్రము నాలుగు గంటలనుండి ౬-౪ గంటల వరకు వివిధ ఖేలనములు నాడవచ్చును. వయస్సు మీరినవారు ఒక మైలుదూరమైనను నడవవలయును.

రాత్రిభోజనము

రాత్రి ౭ నుండి ౮ గంటల లోపల భోజనము చేయవలయును. భోజనానంతరము అనగా ౬-౪ గంటలకు మరల నొక పదునయిదు నిమిషములు దైవ ప్రార్థన చేయుటుత్తమము. రాత్రికి పెరుగు పోసుకొనరాదు. పాలుత్తమము అయినను మొదటినుండి పెరుగు వాడు నలవాటు కలవారు దానిలో కొద్దిగ నీరు కలిపి పుచ్చుకొనవలయును. భోజనానంతరము మూడు తమలపాకులతో తాంబూలము వేసికొనవలయును. కొందరు రాత్రిక పాలు త్రాగెదరు. అట్టి అభ్యాసము కలవారు పాలు త్రాగిన వెంటనే పరుండరాదు. భోజనము చేసిన పిమ్మట రెండు గంటల సేపటికి పరుండ వలయును.

నిద్ర

పగలంతయు చేసిన శ్రమతీరుటకుగాను ప్రతివ్యక్తి పరుండవలసియుండును. శిశువులు తప్ప మిగతవారందరును యెనిమిది లేక పది గంటలు పరుండవలయును. రాత్రి పది గంటల పిమ్మట మేల్కొని యుండరాదు.

సంభోగము

వివాహితులు మను ధర్మ శాస్త్రమందు గార్హస్థ్య అధ్యాయమున చెప్పబడిన విధుల ప్రకారము మెలగవలయును. లేనిచో అల్పాయుష్కుల గుదురనుటలో సందియములేదు. సంభోగము సంతానోత్పత్తికేకాని పశు స్వభావముగల కామ నివారణమునకై కాదని గ్రహించ వలయును. శాస్త్రరీత్యా నడచిన వివాహితులు సదా బ్రహ్మచారులని మన ధర్మశాస్త్రములు ఘోషించుచున్నవి. కనుక యువతీ యువకు లీవిషయము లు సదా జ్ఞప్తి యందుంచు కొనెదరు గాక!

గమనింప దగిన కొన్ని విషయములు

మంచినీరు నిలబడి త్రాగరాదు. నెయ్యి, ఫలములు, పాలు, పుచ్చుకొనిన పిమ్మటను, నిద్ర నుండి మేల్కొనిన పిమ్మటను, సంభోగానంతరమును, తాంబూలము వేసికొనిన తర్వాతను, స్నానానంతరమును, నీరు త్రాగినచో పెక్కు వ్యాధులు సంభవించుటకు కారణ మగును. అమిత వ్యాయామము కూడదు, రాత్రి చాల కాలము మేల్కొని చదువరాదు. పరీక్షలకు జదువు వారుదయమున నాలుగింటలకు లేచి చదువ వలయును. చన్నీటి స్నానము చేయువారు మొదలు సిరస్సుపైన నీరుపోసికొన వలయును. అకాల మందు స్నానము చేసినచో సాంబ్రాణి ధూపము వేసికొన వలయును. వీర్యవృద్ధికై ఫలములు తినుచుండ వలయును. అమిత కారము, పులుసు వర్జింప వలయును. మత్తు పదార్థములను సేవించరాదు.

పాఠక మహాశయా! ఇందు ఆరోగ్యము గూర్చి కొన్ని ముఖ్య సూత్రములనే వ్రాసితిని. అయినను వీని ప్రకారము నడచిన యెట్టి వ్యాధులు మీకు సంభవించ వనియు, పూర్వ కర్మాను సారము తగిలినను, త్వరలో నివారణ మగునని యు, నేను నా అనుభము వలన రూఢిగ చెప్పగల ను. కనుక వీనిని ఆచరణయందుంచి దేశీయులు సర్వదా ఆరోగ్యవంతులై యుండెదరు గాక!

తిప్పర్తి

(ఒక విలేఖరి)

గ్రంథాలయము

రక్తాక్షి సంవత్సరము జన్మించిన గ్రంథాలయ కన్య, క్రమముగా శుక్లపక్ష చంద్రునివలె వృద్ధిచెంది బహుళపక్ష చంద్రునివలె క్షీణదశపట్టినది కాని తిప్పర్తిలో జరిగిన సభల మూలగా గొని మరల పెరుగసాగినది

మొత్తము ౧౨౮ గ్రంథములు గలవు. అవి రెండువంవత్సరముల క్రిందట సమకూర్చబడినవే. వర్తక సంఘము వారు గోలకొండ పత్రికను మాత్రము తెప్పించుచున్నారు.

వర్తక సంఘము

ప్రసిద్ధిచెందిన వర్తక సంఘములలో తిప్పర్తి సంఘ మొకటి, సంఘ మేర్పడిననాటి నుండియు బాగుగనే పని చేయుచున్నది. కాని రెండునెలల క్రిందట వారిలో వారికి కలహములు జరిగి చందాలు వసూలుచేయుటగాని ధర్మఖర్చు సమకూర్చుటగాని జరుగుటలేదు. ఇప్పుడు తగాదాలు పరిష్కరింపబడినవి ఎన్నికలు జరిగినవి. ఈ క్రిందివారు యేకగ్రీవముగా యెన్నుకొనబడిరి:—

అధ్యక్షుడు పబ్బతి యల్లయ్యగారు
ఉపాధ్యక్షుడు మూసె పాపయ్యగారు
కార్యదర్శి నీలా వెంకట్రామయ్యగారు
సహాయ కార్యదర్శి అల్లాటి నర్సయ్యగారు

సుజాత ఆగిపోయినది

సుజాత పత్రిక కొన్ని కారణములచేత ఆగిపోవలసివచ్చినదని చందాదారులకును విలేఖకులకును సూచించుటకు చింతించుచున్నాము.

ఇట్లు
మేనేజర్
సుజాత పత్రిక

గ్రంథ విమర్శనము

అసలు గ్రంథము—బాలరామాయణము
ప్రకాశకులు యం. పి. శర్మ కంపెని, నెల్లూరు
నకలు గ్రంథము—బాలరామాయణము
ప్రకాశకులు చంద్రనారాయణసెట్టి సికింద్రాబాదు
వెల రెండుచోట్ల ప్రతి ౧ కి ౦ ౪ ౧

ఈ రెండు గ్రంథములను యం. పి. శర్మ కంపెనివారు మాకు విమర్శనార్థము యదార్థ ప్రకటనార్థము న్యాయ నిరసనార్థమును పంపియున్నారు. హైదరాబాదు రాష్ట్రములో నిట్టి పగటి దొంగతనము జరుగుట చాల విచారకరము.

ఈ రెండు గ్రంథములను మేము చూచినాము. శర్మ కంపెని వారి గ్రంథము ౧౯౧౫ వ సం॥ నుండి ౧౯౨౮ వరకు సుమారు ౩౦ వేల ప్రతులు ఖర్చైనవి. సికింద్రాబాదు గ్రంథము ౧౯౩౦ లో బయలు వెడలినది. ఈ రెంటి పేరు ఒకటే. ముఖపత్రముపై నెల్లూరు గ్రంథముపై (Classics) No.2 అని యున్నది. సికింద్రాబాదు దానిపై కూడ నట్లే యున్నది. అనగా సం ౧ సం ౨ మున్నగునవి కూడ యిదే నమూనాపైననే యున్నవని దీనియర్థమో యేమో యిప్పుడు సరిగా జెప్పజాలము నెల్లూరు గ్రంథకర్త, వాసుదేవరావుగారు. సికింద్రాబాదు గ్రంథకర్త వేంకట రామానుజయ్యగారట. ఇత డెవ్వరో తెలియదు కాని

,,ఘటం భింద్యాత్ పటం ఛింద్యాత్
కుర్యాద్వా ద్వాగార్ధ భస్వరం।
యేనకే నాప్య పాయేన
నరో యా ప్యాతి గౌరవమ్'

అన్నట్లు ఎట్లయితేనేమి మంది గ్రంథమునుండి చౌర్యము చేసి వ్రాసిన నేమాయె అని వ్రాసిన బాబతీ గ్రంథము రెండు గ్రంథములలోని విషయ సూచిక లొకటియే చౌర్య గ్రంథములో ,,జటాయు మరణము'' అని యొక ప్రకరణము హెచ్చుగా పెట్టి తృతీయం పం: ను పట్టినాము.

ఇక గ్రంథములోని విషయములు. ఇవి మక్కికి మక్కిగా నున్నవి మొట్ట మొదటి వాక్యములను జూతుము.

అసలు గ్రంథము పిల్లలారా! రామాయణములోని కథ లన్నింటిని మీకు గొన్ని మాటలలో జెప్పెదను.

నకలు గ్రంథములో బాలురా! రామాయణ చరిత్రము మీకు గొన్ని వాక్యములచే వచించెదను

రెండవ ప్రకరణములలో

అసలు గ్రంథములో— ఈ కాండములో శ్రీరాముని జననము, అతని చిన్ననాటి క్రీడలు వర్ణింపబడి యున్నందున నీ కాండమునకు బాలకాండము అని పేరు పెట్టబడి యున్నది.

నకలు గ్రంథములో—ఈ బాలకాండములో శ్రీరాముని నుత్పత్తియు ఆయన బాల్య క్రీడలు మొదలగునవి వర్ణింపబడుటచే నీ కాండమునకు బాలకాండము అని పేరిడ బడినది. ఈ ప్రకారముగా ప్రతి వాక్యమును ఈ నకలు గ్రంథములో కొన్ని పదముల మార్పుచే నున్నందునట్లుగా ప్రకటింపబడినది. గ్రంథమంతయు చౌర్యము తప్ప మరేమియు కాదు. ఇట్లు చౌర్యము చేసిన గ్రంథకర్త యున్ను, ప్రకటించిన సెట్టిగారున్ను నెల్లూరి గ్రంథము మన రాష్ట్రములో కాపీరైటు పొందియుండిన న్యాయస్థానమున నిలచి నష్టము కట్టి యిచ్చి యుందురు, అట్లువారు చేయనందున నిట్టి నీతి బాహ్యపు పనులకు పూను కొందురు. ఇకముందైనను బ్రిటిషు ప్రాంతములవారు తమ గ్రంథముల కాపీరైటును మా యిలాకాలో కూడ చేయించి యిట్టి దొంగల యాటలు సాగకుండనట్లును తాము నష్టపడకుండ నట్లును చూచుకొందురుగాక!

ధనమహిమ:—గ్రంథకర్త పాకాల అలూరు వాసుదేవయ్యగారు క్రౌన్ సైజు ౫౬ పేజీలు వెల ౩ అణాలబిళ్లలు పంపవలయును, విలాసము ఎ. వి. రామచంద్రన్ బి. ఏ. వెమూర్తిలేన్, పి. టి; మద్రాసు

గ్రంథకర్తగారీ చిన్ని పొత్తమునందు ధన మహిమను పెక్కు లోకోక్తులతోను, సంస్కృత శ్లోక నిదర్శనములతోను. మంచి శైలిలో వర్ణించి యున్నారు. మంద చిత్తునికథ ఇందు వివరించి యున్నారు. ధీమతి చేయు హితబోధ జ్ఞప్తి యందుంచుకొనదగినది. చివరకు దీనినివిద్యాధనముతో పోల్చి, దేనికాహెచ్చు గౌరవము కలదో తేటపరుచ బడినది. బాల గోపాలము చదువదగినది.

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు

1 బి. ఎస్. సెట్టి అండు కో రెసిడెన్సీబజారు
2 నా. గౌరీశంకరవర్మ ,,
3 గాలిగాను బి పురోహిత్ ,,
4 డి. యద్దా మొహతా ఫత్తరు మసీదు ఎదుట } గౌలిగూడ

సికింద్రాబాదు

1 మట్పూరి నారాయణ మూర్కటు బజారు.

గోలకొండ పత్రిక

తూపు బజారు హైద్రాబాదు దక్కను.

సంవత్సరము చందా

	రు. ౭—౦—౦
అర్ధ ,,	౩—౧౨—౦
విడి పత్రిక	౦—౧—౪

Printed and Published by G. Ramakrishna Reddy at Golkonda Power Press Hyderabad Dn. Editor K. Balakrishna Reddy